TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




మంగళవారం మార్చి 03, 2026 | సంపుటి :01 | సంచిక :44 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1:00

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై డ్రోన్ దాడి..

### చమురు ఉత్పత్తిపై ఎఫెక్ట్

- అరామ్‌కో రిఫైనరీపై దాడి: సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాలలో ఒకటైన 'రాస్ తనురా'లోని అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసింది.
- మంటలు మరియు మూసివేత: ఈ దాడి కారణంగా రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు సమాచారం.
- చమురు ధరల పెరుగుదల: ఇప్పటికే యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర 10 శాతం పెరిగి, బ్యారెల్ 80 డాలర్లకు పైగా చేరుకుంది. తాజా దాడితో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.



## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!



- ఇరాన్ దాడులు: తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ భారీ దాడులకు దిగింది.
- అమెరికా ఎంబసీపై దాడి: కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు సమాచారం. అక్కడ భారీగా పొగలు అలుముకోవడంతో అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి.
- పలు నగరాల్లో పేలుళ్లు: దుబాయ్, దోహా, అబుదాబి, మనామా (బహ్రెయిన్) నగరాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.
- సైప్రస్‌లో ఉద్రిక్తత: సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై కూడా డ్రోన్ దాడి జరిగింది, అయితే దీనివల్ల స్వల్ప నష్టమే వాటిల్లిందని అక్కడి ప్రభుత్వం తెలిపింది.
- ఇరాక్ స్పందన: ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలోకి వచ్చిన రెండు డ్రోన్లను ఆ దేశ రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి.

## కళాశాల బస్సును ఢీ కొట్టిన బైక్.. ముగ్గురు యువకుల మృతి




ఏలూరు: ఏలూరులోని డీపాల్ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి.. కళాశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్



అమరావతి: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. పేజి 2లో ▶

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి



- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్

## మా అబ్బాయి వివాహానికి రండి



హైదరాబాద్‌లో ఈ నెల 5న జరిగే తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు ఆహ్వానించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## హైడ్రా పేరిట పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు: బండి సంజయ్



కామారెడ్డి: హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

## అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

### ఎక్స్‌వేటర్లతో ఇసు క తవ్వకాలే నిదర్శనం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధన లకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు




అమరావతి: ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్ దరఖాస్తుల సమర్పణకు గడువు తేదీని పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్.మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చి 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2వేలతో మార్చి 25, రూ.4వేలతో మార్చి 30, రూ.10వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. పేజి 2లో ▶

## సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

- కొత్త బాధ్యతలు: ఫిబ్రవరి 28న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రిటైర్ అయిన విజయానంద్‌ను, ప్రభుత్వం సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది.
- బాధ్యతల స్వీకరణ: అమరావతి సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన ఈరోజు (మార్చి 2) బాధ్యతలు



## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

రొళ్ల: ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమైన ఘటన శ్రీసత్యసాయి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రొళ్ల మండలం హెచ్.టి హళ్లి వద్రహట్టి గ్రామానికి చెందిన వీరేశ్ తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తల్లి సుబ్బమ్మ, భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు రోహిణి, రచనతో కలిసి నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన వీరేశ్.. భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 27న ఇంట్లో మరోసారి గొడవ జరిగింది. పేజి 2లో ▶



# సంపాదకీయం

## ఇథనాల్ 20 : ప్రజల జీవితాలతో చెలగాటమాడే పథకం

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో రెండు ఇథనాల్ పరిశ్రమలు స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమ వస్తే సదరు స్థానిక ప్రజలకు క్యాన్సర్, శ్వాసకోశ చర్మవ్యాధులు, చిన్నపిల్లలకు, గర్భిణులకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు అనుమతులు లేవని, ఈ పరిశ్రమ వలన నీరు కలుషితం అవుతుందని, పర్యావరణం పూర్తిగా దెబ్బ తింటుందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటికి తోడు ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. నీటి వినియోగం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. 'మాకు పరిశ్రమలు కావాలి కానీ...కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు మాత్రం వద్దు' అంటూ నినాదాలు చేశారు. ప్రజలకు మద్దతుగా నిలబడటానికి వచ్చిన వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు నిర్బంధించారు. ఈ పరిశ్రమను వ్యతిరేకిస్తూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కిసాన్ సెజ్‌లో నిర్మించే రాంకీ బయో ప్రైవేట్ లిమిటెడ్ 370 కిలోలీటర్లు, గాయత్రీ రివ్యూస్ అండ్ అలైడ్ ఇండిస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ 200 కిలోలీటర్ల ఇథనాల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కిసాన్ సెజ్ పేరిట దాదాపు 27 ఏళ్ల క్రితం 2,776 ఎకరాల భూమిని సేకరించారు. ఎరువుల ఫ్యాక్టరీ, వ్యవసాయ పరిశ్రమల పేరుతో రైతుల నుంచి సేకరించి ఆ భూమిలో ఇంతకాలం ఏ పరిశ్రమ పెట్టకుండా చివరికి ప్రాణాలతో చెలగాటమాడే పరిశ్రమలు పెట్టడం పట్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిశ్రమ వలన తమ జీవనానికి, గ్రామాలకు, భూములకు తీవ్ర నష్టం జరుగుతుందని, కాలుష్య కారక పరిశ్రమలు పెట్టవద్దని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

ఈ ప్రాజెక్టు వర్గీకరణలోనే ప్రమాదకరమైన అంశాలు ఉన్నా, 'క్యాటగిరి ఏ' బదులు తక్కువ ప్రమాదాలున్న 'క్యాటగిరి బీ'గా చూపటంలోనే పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరి బట్టబయలవుతుంది. అసలు కిసాన్ సెజ్‌లో ప్రమాదకరమైన రసాయనాలను వెదజల్లే పరిశ్రమలకు అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇవ్వడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. చట్టబద్ధంగా చెల్లని టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఆధారంగా తయారైన లోపభూయిష్టమైన పర్యావరణ ప్రభావ నివేదికలతో (ఇఐఏ) ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించటం ప్రజల హక్కులను హరించటం కిందకు వస్తుంది. వాయు కాలుష్యంపై సరైన అంచనాలు లేవు. ప్రధానంగా నీటిపై ఆధారపడే రెండు పెద్ద పరిశ్రమలను ఒకే ప్రాంతాల్లో నిర్మించటం ద్వారా ఏర్పడే నీటి కొరత గురించి పేర్కొనలేదు. ప్రమాదాల ప్రభావాన్ని, ఏరియా విస్తృతిని తగ్గించి చూపించారు. ఈ పరిశ్రమల వలన స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు వస్తాయనే స్పష్టత కూడా లేదు. మొత్తం ప్రక్రియలో ప్రజల భద్రత, నీటి వనరుల, పర్యావరణ పరిరక్షణ కంటే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో ప్రజలను మరింత సమస్యల ఊబిలోకి నెట్టటమే అవుతుంది.

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో శ్రీహనుమాన్ బయో ఫ్యూయల్స్ సంస్థ పేరుతో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయమని 2024 జులై 12న ఎ.పి కాలుష్య నియంత్రణ మండలికి ఈ ప్రాంత రైతులు తమ అభ్యంతరాలను తెలియజేసినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగానే ఉంది. దీని గురించి గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టటం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా ఈ ప్లాంట్ వలన సాగునీటికి తీవ్రమైన కొరత ఏర్పడుతుందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా ఉంది.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021లో 'ఇథనాల్ 20' అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి దేశంలో వాడుతున్న పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలి. ఈ నిర్ణయం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. ఈ నిర్ణయాన్ని అదునుగా తీసుకొని బడా కార్పొరేట్ శక్తులు ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించాయి. ముందు కెసిఆర్ పాలనలో ఉన్న తెలంగాణలో 30 ప్రాంతాలలో అనుమతులు సంపాదించారు. 2024 అక్టోబర్‌లో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఆ ప్రాంత రైతులు, ప్రజాస్వామ్యవాదులతో ఏర్పాటైన పోరాట కమిటీ నాయకత్వాన రోజుల తరబడి నిరవధిక నిరాహార దీక్షలు చేశారు. అంతేకాక, జాతీయ రహదారిని దిగ్బంధనం చేయడంతో చివరికి జిల్లా కలెక్టర్ వచ్చి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపివేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. రాజస్థాన్‌లో కూడా ఇదే తరహా ఉద్యమాలు సాగాయి. అలానే నారాయణపేట జిల్లా చిత్తనూరు గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాటికీ రద్దు చేయకుండా నాటకాలు ఆడుతున్నది.

మన రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇథనాల్ పరిశ్రమలు పెట్టటానికి కార్పొరేట్ శక్తులకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లా రాచర్లపాడు ప్రాంతం రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇక్కడ పెడుతున్న రెండు ప్లాంట్లకు అనుమతులు ఇవ్వవద్దని రైతాంగం చేస్తున్న ఆందోళనలను చంద్రబాబు ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. పెరుగుతున్న ఇంధన వనరుల కొరతను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకవైపు... సోలార్ విద్యుత్తును సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఇంధన పొదుపులో భాగంగా ఎప్పటి నుంచో ఎలక్ట్రిక్ రైళ్లను నడుపుతూ, ఇప్పుడు అన్ని స్థాయిలలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నది.

## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

దరఖాస్తుల తప్పుల సవరణకు ఏప్రిల్ 4-6 వరకు అవకాశం కల్పించారు.
పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వరకు, 18న నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో ఉంటాయి. ప్రాథమిక 'కీ' మే 23న విడుదల చేసి, 25 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఫలితాలు జూన్ 1న ప్రకటిస్తారు.

## సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సీఎస్‌గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం ఆయన్ను ముఖ్యమంత్రి ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలోని మొదటి అంతస్తులో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, తితిదే వేదపండితుల ప్రత్యేక పూజల అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

మొదటిపేజీ తరువాయి


అదేరోజు రాత్రి ఇంటి నుంచి సుబ్బమ్మ, లక్ష్మి, రోహిణి, రచన బయటకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి బంధువులు వెతుకుతున్నా వారి ఆచూకీ లభించలేదు. దీంతో మార్చి 1న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గౌతమి తెలిపారు. వీరేశ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు.

## ఎగువ అహోబిలంలో ఘనంగా రథోత్సవం



ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా జ్వాలా నరసింహస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువు తీర్చారు. అర్చకులు రథం వద్ద సంప్రదాయబద్ధంగా పూజలు చేసి శుభ ముహూర్తంలో రథాన్ని ముందుకు కదిలించారు. ఆలయ తిరువీధులో స్వామి రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవింద నామ స్మరణలతో తిరువీధుల్లో మారుమోగింది. దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామి కళింగ నర్తనోత్సవ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామివారిని ప్రత్యేకంగా ఆరాధించారు.

## సౌదీ, బహ్రెయిన్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్



దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ గల్ఫ్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫా, సౌదీ అరేబియా మహ్మద్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు దేశాలపై దాడులను ఖండించారు. ఇరు దేశాల్లో భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు.
ఇజ్రాయెల్, అమెరికా జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ చీఫ్ ఆయతుల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడుతోంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి.

## అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే అని ఆరోపించారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది అని చెప్పారు.కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు అని వ్యాఖ్యానించారు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు

## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..!

మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ దాడులు చేపట్టింది. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

**దుబాయ్, దోహాల్లో పేలుళ్లు..**

మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి.

**అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్**

ఈసందర్భంగా యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తోన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. యుద్ధం విషయంలో అమెరికా (ఖూూ)తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. "ఈ దాడులను మేం మొదలుపెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు" అని అలీ లరిజానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సౌదీలోని అతిపెద్ద రిఫైనరీపై

మొదటిపేజీ తరువాయి

ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై ఇరాన్ షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.
ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. చమురు రవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధి లో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు 10 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 80 డాలర్లు దాటింది. ఇప్పుడు తాజా దాడులతో ఈ ధర మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. ఈ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడి జరగ్గా.. దుబాయ్, దోహా, అబుదాబి, జెరూసలెంలోనూ ఈ ఉదయం పేలుడు శబ్దాలు వినిపించాయి.

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

ఆయా దేశాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్‌ఆర్‌టీఎస్) కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్‌ఆర్‌టీఎస్ 24/7 హెల్‌లైన్ 0863-2340678, వాట్సాప్ o91 85000 27678 నంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: ష్ట్రవశ్రీజూశ్రీఱఅవఏఝజూఅతీం.షశీఎ ద్వారా సంప్రదించి సహాయం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

## మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు.ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతుకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్

# భక్తిశ్రద్ధలతో బాబాను దర్శించుకుంటే అన్ని శుభాలే

**బీజేపీ రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్**





**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయం 26వ వార్షికోత్సవం సందర్భంగా పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత పెంపొందించడంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు కీలకమని అన్నారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ప్రత్యేక అభిషేకాలు, మహా మంగళహారతి, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, బాబు రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,నవీన్,మనోజ్ యాదవ్, దేవేందర్ దాస్, హరి , రామారావు నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెప్పుకోసం అబద్ధాలు మాట్లాడటం సరైంది కాదన్న మాజీ ఎమ్మెల్యే

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



నియోజకవర్గ కేంద్రం అనపర్తి ఏరియా ఆసుపత్రి పెంపు విషయంలో సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గతంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి 100 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగిందని 2014లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 30 పడకలకు కుదించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. బలభద్రపురం గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన సమయంలో తానే స్వయంగా విన్నవించగా 2022 సెప్టెంబర్ 12 న ఆసుపత్రి ని తిరిగి వంద పడకల స్థాయికి పెంచుతూ జీవో తీసుకురావడం జరిగిందని సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అదనపు భవనాల నిర్మాణం కోసం రూ.13 కోట్లు మంజూరు చేయించి 2023 మార్చి 5 న తానే శంకుస్థాపన చేశానని ఆ శిలాఫలకం పై డాక్టర్ రామ గుర్రెడ్డి పేరు కూడా ఉందని తెలిపారు. బాధ్యతాయుతమైన హోదాలో ఉండి వాస్తవాలు తెలిసి కూడా ఎమ్మెల్యే మెప్పుకోసం అబద్ధాలు మాట్లాడటం సరైంది కాదని మాజీ ఎమ్మెల్యే సత్తి హితవు పలికారు. రాజకీయ నాయకులు ఏవైనా మాట్లాడతారని ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన సూపరింటెండెంట్ హోదాలో ఉన్న రామ గుర్రెడ్డి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని ప్రజల సాక్షిగా జరిగిన అభివృద్ధిని కప్పిపుచ్చే ప్రయత్నం చేయవద్దని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి ప్రాంతానికి చెందిన పలువురు స్థానిక నాయకులు జూపల్లిని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుణగంటి వాసుదేవరావు, ఎర్రవెల్లి వాస్దేవరావు, నిమ్మల సంతోష్ రావు, నర్సింగరావు, పాండురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రముఖ బిల్డర్ పులి మురళి పుట్టినరోజు వేడుకలు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ బిల్డర్ పులి మురళి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాలడుగు నాగేశ్వరరావు. మండవ రాధే శ్యామ్, అనిల్ నీంకర్, వట్టి ఉపేందర్ రెడ్డి, పి శ్రీనివాసరాజు, .బైరోని లక్ష్మణ్. బి ఆర్ యస్ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్. మోజెస్. నాని. తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధి రాజ్యాంగ వ్యతిరేకి

» భారతదేశం ప్రజల సంస్కృతి సాంప్రదాయాలపై హేళన
» ఎఐ సమ్మిట్ లో ప్రపంచ నేతల ముందు అర్ధ నగ్నం కుట్రలు
» రాహుల్ వికారాబాద్ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన
» బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ముందస్తు అరెస్టు







**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:2,**
రాహుల్ గాంధి రాజ్యాంగ వ్యతిరేకి, భారతదేశం ప్రజల సంస్కృతి, సాంప్రదాయాల పై హేళన చేయడాన్ని గమనిస్తే అర్థమౌతుందని వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం వికారాబాద్ జిల్లాలో రాహుల్ గాంధి పర్యటన సందర్భంగా, ఆయన ఇటీవల చేసిన వ్యాఖ్యల పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ శాంతియుత నిరసన చేపట్టిన కొప్పుల రాజశేఖర్ రెడ్డిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య భావిస్తూ హిందు సమాజం ఖండించింది. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ఎఐ సమ్మిట్ సందర్భంగా భారత దేశ ప్రతిష్ఠను మోదీ ప్రభుత్వం పెంచే విదంగా ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న దేశ వ్యతిరేకులు అర్ధ నగ్నంగా మారీచులు గా మారి దేశ గౌరవాన్ని తగ్గించేందుకు, ప్రపంచ దేశాది నేతలు, నిపుణుల ముందు భారత రాజ్యాంగము నకు వ్యతిరేకంగా ప్రవర్తించదాన్ని అయన తప్పు బట్టారు. పార్లమెంట్ లో పరాయి దేశాలకు విహార యాత్రల్లో దేశ సంస్కృతి, సంప్రదాయాలను కించపర్చడం జాతీయ మీడియాలో ప్రచారం చేయడం వంటి చట్ట వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం పై ప్రతి భారతీయుడు అగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని గౌరవ స్థానానికి చేర్చిన నరేంద్ర మోదీ పై వ్యక్తిగత దూషణలు చేయడం పూర్తిగా బాధ్యతారాహిత్యం అన్నారు. దేశ ప్రతిష్ట పెరగడం కాంగ్రెస్ నాయకులకు ముక్యంగా రాహుల్ గాండీ కి ఇష్టం లేదని, వారి మాట తీరు స్పష్టం చేస్తుందని, కాంగ్రెస్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతపరమైన వివక్షకు తెర లేపారని ముస్లింలు, క్రిస్టియన్ సముదాయాలకు మాత్రమే అను కూలంగా వ్యవహరిస్తూ, హిందూ సమాజాన్ని పక్కన పెట్టే విధంగా పాలన కొన సాగిస్తున్నదన్న భావన ప్రజల్లో బలపడుతోందని,ఈ విధమైన రాజకీయ ధోరణి సామాజిక ఐక్యతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని డాక్టర్ హెచ్చరించారు. శాంతియుతంగా అభిప్రాయాలను వ్యక్తపరచే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, హక్కును కాలరాస్తూ ఒక మాజీ జిల్లా అధ్యక్షుడిని ముందస్తుగా అరెస్టు చేయడం అనేది ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడం వంటిదేనని అన్నారు.

మా డిమాండ్లు:-
కొప్పుల రాజశేఖర్ రెడ్డి తో పాటు బీజేపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. శాంతియుత నిరసనలపై పోలీసుల అణచివేత చర్యలను నిలిపివేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ సమానత్వంతో పాలన చేయాలి, వికారాబాద్ జిల్లాలోని ప్రజల భావాలను గౌరవిస్తూ, మేము చట్టపరమైన, ప్రజాస్వామ్య మార్గాల్లోనే మా పోరాటాన్ని కొనసాగిస్తాము అంటూ ఆ పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, ఐటి ఇంచార్జ్ రవీందర్, ప్రవీణ్ రెడ్డి,నరసింహులు, మల్లేశం, మానేయ్య తదితరులు అరెస్ట్ అయినా వారిలో ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి ఉంటే... పార్లమెంటులో ప్రవేట్ బిల్లు పెట్టాలి

**- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిగా అమలు చేయాలి**
**- రాహుల్ గాంధీకి రాజేందర్ పటేల్ గౌడ్ బహిరంగలేఖ**



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 02:**
కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించేలా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రానున్న బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్ లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి బీసీ డిమాండ్లపై రాజేందర్ పటేల్ గౌడ్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా రాజేందర్ పటేల్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగనన జరిగి, జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా దక్కాలన్న రాహుల్ గాంధీ నినాదాన్ని, ఆచరణలో చూపించడానికి తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక న్యాయానికి ఒక మోడల్ గా రాహుల్ గాంధీ చేయాలని ఆయన కోరారు
అతి త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీకి, రెండవది ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి సంబంధం లేని వారిని, ఇప్పటికే తమ జనాభా దామాషా కంటే ప్రాతినిధ్యం ఎక్కువగా రాజకీయంగా ఉన్న అగ్రకులాలకు అవకాశం ఇవ్వకుండా బీసీలకే ఇవ్వాలని ఆయన కోరారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టులలో, ప్రభుత్వ కాంట్రాక్టులలో, రాష్ట్ర బడ్జెట్ లో, అన్ని స్థాయిలోనూ తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించే పేద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈబీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ ఆదేశించాలని ఆయన కోరారు ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల ఆధిపత్య వర్గాల దాడిలో రెండు నెలల పసికందు మరణించిన విషయంలో రాహుల్ గాంధీ తక్షణమే జోక్యం చేసుకొని నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని, బీసీ కుటుంబాలను ఆదుకోవాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా బీసీలకు కూడా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని రాజేందర్ పటేల్ గౌడ్ కోరారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా ఉన్న బీసీల ఆకాంక్షలను గౌరవించకపోతే, బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా తగ్గదని, దేశంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి జాబితాల ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా చేరుతుందని రాజేందర్ పటేల్ గౌడ్ హెచ్చరించారు.

# అంగన్వాడీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం:ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులు, ముఖ్యంగా చిరు ఉద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందనేది వాస్తవమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందని పరిస్థితి ఉండేదని నేడు ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ముందు కూటమి పార్టీలు కొన్ని హామీలు ఇవ్వడం నేడు వాటిని అమలు చేసే దిశగా ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ఆ హామీల్లో ఒకటి రెండు మినహా అన్ని పూర్తి చేయడం జరిగిందని నల్లమిల్లి తెలిపారు. వాటిని కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు. శాసనసభలో ఇటీవల అంగన్వాడీల సమస్యలను ప్రస్తావించానని ప్రధానంగా వేతనాల పెంపు సంక్షేమ పథకాలు అందజేయాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు. ఇప్పటికే 58 వేల 204 మంది అంగన్వాడి సూపర్వైజర్లు, వర్కర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5 జి స్మార్ట్ ఫోన్లు కూటమి ప్రభుత్వం అందజేయడం జరిగిందని అన్నారు. స్మార్ట్ ఫోన్లు అంత చేయడానికి ముఖ్య ఉద్దేశం గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు సత్వరమే పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ తొమ్మిది నెలల్లోనే రూ. 20 కోట్లు కేటాయించి గ్రాట్యూటీ అందజేయడం, మినీ అంగన్వాడి కేంద్రాలను అప్గ్రేడ్, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్థిక సంక్షోభం కారణంగా కొంత జాప్యం జరిగిందే తప్ప అంగన్వాడి, ఆశ వర్కర్ల వంటి చిరు ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ విషయం గమనించి అర్థం చేసుకుని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. ఈ సమావేశంలో సిరసపల్లి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, పోతంశెట్టి సుభాషిని,కర్రి శేషారత్నం తదితరులు ఉన్నారు.

# ప్రజలు కష్టాల్లో ఉంటేనే..! - కాంగ్రెస్ అధికారం లో ఉంటది .!

**లగచర్ల రైతులు భారతీయులు అందుకే దూరమా..?**
**ప్రజలు కాంగ్రెస్ కు తెలంగాణలో కర్రు కాల్చి వాత పెట్టుడు ఖాయం ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజా సంఘాలు,పలు పార్టీల నాయకులు**








**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/ వికారాబాద్, మార్చి:2,**
దేశ ప్రజలు కష్టాల్లో ఉంటేనే..! కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని, ఆ పార్టీ సిద్ధాంతంగా చెప్పవచ్చని ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఆరోపించారు.
లగచర్ల రైతులు తాము నష్టపోయమని మొరపెట్టుకుంటే కన్నెత్తి చూడని కాంగ్రెస్ ఢిల్లీ నాయకులు, పార్టీ కార్యకర్తలు మాట్లాడుకునే మీటింగుకు రావడం సిగ్గు చేటన్నారు. అక్కడి రైతులు భారతీయ ధర్మాన్ని పాటించించి నందుకే దూరంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం అనంతరం ఓట్లేసి గెలిపించిన ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తెలంగాణ రావడానికి రాహుల్ గాంధీ కి తీరిక ఉండదని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం, వాళ్ళ అవసరం కోసం రాష్ట్రమంతా తిరిగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓట్లేసిన ప్రజలు కష్టాల్లో ఉంటే మాత్రం కన్నెత్తి చూడరు అంటూ అగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు తీర్చండని ప్రజలు రోడ్డెక్కితే పట్టించుకునే సమయం రాహుల్ గాంధీకి ఉండదు. రెండేండ్లలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విష ఆహారం తిని చనిపోయిన పిల్లల విషయంలో స్పందన లేదు. మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ అయినప్పుడు చిన్నారులను పరామర్శించేందుకు రాహుల్ గాంధీకి సమయం లేదు.
లగచర్ల గిరిజన రైతులను వేధించి, బెదిరించి, జైలులో పెట్టినప్పుడూ రాహుల్ గాంధీ ఎక్కడున్నారు. బుల్డోజర్లు పేదల జీవితాలను నాశనం చేస్తున్నప్పుడు ఆయనకు తెలంగాణ గుర్తుకు రాలేదు. కానీ అదానీ గ్రూప్ స్పాన్సర్‌షిప్ చేసిన మెస్సీ ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తిలకించేందుకు, వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరు కావడానికి మాత్రం సరిపడా సమయం దొరికింది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..? ఎన్నికల హామీగా కాంగ్రెస్ ను గెలిపిస్తే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరు ఇచ్చిన హామీ ఏమైంది. ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటనలు చేసి, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నేను పూచీ అంటూ మీరు ఇచ్చిన గ్యారంటీ ఏమైంది..? హామీలు ఇస్తున్నాం ఆరు నూరైనా అమలు చేసి తీరుతాం అని గొప్ప- గొప్ప మాటలు చెప్పిన మీరు, ఇచ్చిన 420 హామీలు గాలికి వదిలేసారు. అవి నెరవేర్చటం సాధ్యం కాదు అని నిరూపించారు. దొంగ హామీలిచ్చి అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి చతికిలపడితే, మీరు సమాధానం చెప్పలేక తప్పించుకు తిరుగుతున్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌ను గెలిపించిన తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మీ చేతకాని ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయం అని వారు అభిప్రాయపడ్డారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 03, 2026

# ముగిసిన కాంగ్రెస్ పార్టీ శిక్షణ తర్పీదు

» రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన స్పీకర్, మంత్రుల
» పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా మధ్య సమావేశం
» కాంగ్రెస్ శ్రేణులతో పోటోలు దిగిన రాహుల్





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:2,** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కీలక రాజకీయ కార్యక్రమాలు సంఘటన సృజియన్ అభియాన్ పేరుతో ఘనంగా శిక్షణ తరగతులు ఘణంగా ముగిశాయి. రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వికారాబాద్ ఎస్ఏపి కళాశాల నుండి అనంతగిరిగుట్ట హరితా రిసార్ట్స్ వరకు భద్రత కట్టుదిట్టం చేశారు. ముందుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్ చేరుకోగా, శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు చేరుకున్న ఆయనకు ఎస్ఏపి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఏపి కళాశాల ప్రాంగణంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఆ తర్వాత హరిత రిసార్ట్స్
సమావేశానికి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణు గోపాల్, ఏ ఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్, ఎఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ హాజరయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిగాయి. పది రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరంలో పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం నాయకత్వ సామర్థ్యాల అభివృద్ధి వ్యూహ రచన తదితర అంశాలపై సమగ్రంగా చర్చలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన డిసిసి అధ్యక్షులు తమ తమ జిల్లాల రాజకీయ పరిస్థితులు క్షేత్ర స్థాయి నిర్మాణాలు ప్రజా సమస్యల అంశాలపై విశ్లేషిస్తూ అనుభవాలను పంచుకున్నారు.
డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి సమన్వయం పెంపు, ప్రజా సమస్యలపై కట్టు బాటు అవసరమని సూచించారు.శిక్షణా శిబిరానికి మంత్రులు హాజరు కావద్దని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ముందుగానే స్పష్టం చేయడంతో, సమావేశం అనంతరం మంత్రులు హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ఫోటోలు దిగారు. అనంతగిరి హిల్స్ ప్రాంతం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల రాకపోకలతో కిక్కిరిసిపోయింది. మొత్తంగా వికారాబాద్ పర్యటన కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహాన్ని నింపిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి. విఐపిల రక్షణలో భాగంగా ఎన్ టి ఆర్ కూడలి నుండి రోడ్డును అనంతగిరి కొండ వరకు మూసి వేయడంతో జిల్లా ఆసుపత్రికి వెళ్లే రోగులు, కళాశాలల విద్యార్థులు, పలు కాలనీ ల ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇంత భయమున్నా నాయకులు ప్రజలు నివసించే ప్రాంతాలకు ఎందుకు రావాలని ప్రశ్నించారు.

# ఏపీయుడబ్ల్యూజే విస్తృత కార్యవర్గ సమావేశంలో సత్తి శ్రీనివాసరెడ్డి





**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి/విజయవాడ):** ఏపీ డబ్ల్యూజే విస్తృత కార్యవర్గ సమావేశంలో ఐజేయు పూర్వ సభ్యులు అనపర్తి కి చెందిన సత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించి పలు విషయాలు ప్రస్తావించారు. అనంతరం ఐజేయు జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి, ఐ జే యు జాతీయ ప్రధాన కార్యదర్శి సోమ సుందర్ ను సత్తి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# కూకట్పల్లి కోర్టు ఆవరణలో క్యాంటీన్ కాన్ఫరెన్స్ హాల్ శంకుస్థాపన...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి కోర్టు ప్రాంగణంలో క్యాంటీన్ కాన్ఫరెన్స్ హాల్ కు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మణ్ , జస్టిస్ విజయసింహారెడ్డి, జస్టిస్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా న్యాయవాది చేదురుపల్లి అర్చన శ్రీనివాస్ గౌడ్ జస్టిస్ లక్ష్మణ్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు.

# "హాఫీజ్ పాషాపై దుష్ప్రచారాలకు కోర్టు శాశ్వత చెక్ సంచలన తీర్పుతో శిష్యుల ఆనందం"

**భారతీయ వెలుగు / ఎస్. పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా**

**"రెహ్మతాబాద్ దర్గా పీఠాధిపతి హజ్రత్ షా గులాం నక్షుంద్ హాఫీజ్ పాషా గారికి అనుకూలంగా నెల్లూరు కోర్టు ఉత్తర్వులు అప్తులు, భక్తులు హర్షం వ్యక్తం"**



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అనుమసముద్రంపేట మండలం రహ్మతాబాద్ గ్రామంలో వెలసిన చారిత్రాత్మక దర్గా రహ్మతాబాద్ షరీఫ్ 250 సంవత్సరాలకుపైగా ఆధ్యాత్మిక చరిత్రను మరియు వారసత్వాన్ని కూడా కలిగి ఉంది. ఈ పవిత్ర దర్గాలో మహనీయ సూఫీ సంతులు హజ్రత్ ఖ్వాజా రహ్మతుల్లా నాయబ్ ఏ రసూల్ (రహ్మతుల్లాహి తఆలా అలైహ్) మరియు హజ్రత్ సయ్యిదా మా హబీబున్నిసా ఖాతూన్ "అమ్మాజాన్" (రహ్మతుల్లాహి తఆలా అలైహ్) వారి పవిత్ర మజార్లు వెలసి ఉన్నాయి.రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశ విదేశాల నుండి కూడా నిత్యం ఇక్కడ వేలాది మంది భక్తులు సూఫీ వార్ల ఆశీర్వాదాల కోసం ఈ దర్గాను సందర్శిస్తుంటారు. ఈ దర్గా యొక్క వారస సజ్జాదానషీన్‌గా సేవలందిస్తున్న హజ్రత్ షా గులాం నక్షుంద్ హాఫీజ్ పాషా గారు ఆధ్యాత్మిక గురువుగా అనేక రాష్ట్రాలలో శిష్యులను కలిగి ఉన్నారు. ఇటీవలి కాలంలో కొన్ని సోషల్ మీడియా వేదికలు, ముఖ్యంగా "హాక్ మీడియా హౌస్ "అనే సోషల్ మీడియా ఛానెల్‌తో పాటు మరికొన్ని యూట్యూబ్, ఫేస్‌బుక్ ప్లాట్‌ఫామ్‌లు కేసు విచారణలో ఉన్న సమయంలోనే హాఫీజ్ పాషా గారిని దోషిగా చిత్రీకరిస్తూ ప్రచారాలు నిర్వహించాయి. ఈ నేపథ్యంలో హాఫీజ్ పాషా గారు నెల్లూరు జిల్లా నాలుగవ అదనపు జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, గౌరవనీయ కోర్టు ఓ.ఎస్.నెం.8/2025 (తేదీ: 17-02-2026)లో శాశ్వత ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టులో విచారణలో ఉన్న కేసులో ముందుగానే దోషిగా ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని,సోషల్ మీడియాలో ఒక వ్యక్తి ప్రతిష్టను దెబ్బతీసే ప్రచారాలు నిషేధించబడినవని,ప్రతి వ్యక్తికి కోర్టు తుది తీర్పు వచ్చే వరకు నిర్దోషిత్వ హక్కు ఉందనీ కోర్టు తెలిపింది. ఈ ఉత్తర్వుల పై హాఫీజ్ పాషా గారి శిష్యులు,అప్తులు, హజ్రత్ ఖాజా రెహ్మతుల్లా నాయబ్ ఎ రసూల్ వారి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వచ్చిన అసత్య ప్రచారాల వల్ల వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారని, తమ ఆధ్యాత్మిక గురువుపై జరిగిన దుష్ప్రచారాలు చూసి మనోవేదన చెందామని తెలిపారు. "సత్యం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందనీ... న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనీ" భక్తులు భావోద్వేగంతో పేర్కొన్నారు. కోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వులు వారికి ధైర్యం, నమ్మకం, గౌరవాన్ని తిరిగి తీసుకొచ్చాయని తెలిపారు.హాఫీజ్ పాషా గారు ఎల్లప్పుడూ న్యాయవ్యవస్థపై సంపూర్ణ విశ్వాసం ఉంచుతరని, చట్టపరమైన మార్గంలోనే ముందుకు సాగుతున్నారని ఆయన అప్తులు పేర్కొన్నారు. దర్గా రహ్మతాబాద్ షరీఫ్ శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక విలువల ప్రతీకగా అని అదే విధానంలో హాఫీజ్ పాషా గారు కూడా నడుస్తారని, ఎలాంటి దుష్ప్రచారాలు ఆ విలువలను దెబ్బతీయలేవని స్పష్టం చేశారు.కోర్టు ఉత్తర్వులను గౌరవిస్తూ సోషల్ మీడియా వేదికలప బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సత్యం... సహనం... న్యాయం -- ఇవే సూఫీ మార్గం అని చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమే హాఫీజ్ పాషా గారి శిష్యులు ఆప్తులు చెప్పారు.

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు.
దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# అంబర్‌పేటలో వ్యాపారి కుటుంబం ఆత్మహత్య కేసును ఛేదించిన పోలీసులు

అంబర్‌పేట్‌లో కుటుంబం ఆత్మహత్య కేసును పోలీసులు ఛేదించారు. గత నెల 24న రామ్‌రాజ్‌తో పాటు అతడి భార్య మాధవి, కుమారుడు శశాంక్ రాజ్ బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి మీడియాకు తెలియజేశారు. అధిక వడ్డీతో హ్యాండ్‌లోన్ తీసుకుని తిరిగి ఇచ్చే వ్యవహారంలో వేధింపులకు గురి చేసిన కారణంగానే కుటుంబం ఆత్మహత్య చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. 'మృతుడు రామ్‌రాజ్.. మల్లాపూర్, చక్రిపురం ప్రాంతంలో 'కింగ్స్ బిర్యానీ' హోటల్‌ను నిర్వహిస్తున్నారు. హోటల్ నిర్వహణ కోసం పలువురి నుంచి సుమారు 57 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించే విషయంలో అధిక వడ్డీ తీసుకుని, బ్లాక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఒరిజినల్ భూమి డాక్యుమెంట్లు తీసుకుని తీవ్ర వేధింపులకు గురిచేశారు నిందితులు. ఆత్మహత్య చేసుకునే రోజు కూడా వేధింపులు కొనసాగించడంతో మనస్తాపంతో రామ్‌రాజ్ తన భార్య, కుమారుడితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి కుమార్తె అమూల్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు' అని సికింద్రాబాద్ జోన్ డీసీపీ వెల్లడించారు. మృతుడు రాసిన సూసైడ్ నోట్‌లో నలుగురు నిందితుల పేర్లు ప్రస్తావించడంతో పోలీసులు వారిని గుర్తించి అరెస్టు చేశారన్నారు సికింద్రాబాద్ జోన్ డీసీపీ. నిందితులు మహమ్మద్ వాసి, రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ నవాజ్, సయ్యద్ మాజీద్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. హ్యాండ్‌లోన్‌ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి సూచించారు.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ కింగ్స్ గుంపు

**- చాచా ఓట్ చోరీ - పోత్ర రాహుల్ 420**
**- ఉత్తర భారత్ ఉడుచుకు తిన్నర్ - దక్షిణ దేశాన్ని దోచుకుంటున్నర్ రేవంత్ హామీలు గాలికి - తెలంగాణ సంఘధ ఖాన్ లకి**
**- వికారాబాద్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మాధవి**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:2,** కాంగ్రెస్ పార్టీ అంటేనే కన్నింగ్ దొరల (కింగ్స్) గుంపు అని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి ఎన్నికల్లో చాచా నెహ్రూ ఓట్ చోరీకి పాల్పడితే, మనుమడు (పోత్ర) రాహుల్ గాంధీ ఎన్నికల్లో గెలిచేందుకు 420 హామీలు కామారెడ్డి, నిజాంబాద్ ప్రజల సాక్షిగా ప్రమాణం చేసినాడని భారతీయ జనతాపార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. మాధవి ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులకు శిక్షణ శిభిరం ముగింపు సమావేశానికి ప్రతిపక్ష నాయకుడు రాహుల్ వచ్చిన సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులను చట్ట విరుద్దంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో బంధించిందాన్ని ఆమె తప్పు పట్టారు. ప్రజలు ప్రయోజకులు కాకుండా, ఆర్థికంగా ఎదగకుండా కుట్రలు చేసి, బానిసలుగా



మార్చుకొని మొసలి కన్నీళ్లు కారుస్తూ 70 సంవత్సరాలు గా ఉత్తర భారత్ ను ఉడుచుకు తిన్నర్, అక్కడ ఎగేసి ఓడిస్తే, దక్షిణ దేశాన్ని దోచుకు తినేందుకు రాగోల గద్దలుగా అంతగిరి కొండపై వాలినరాని ఆరోపించారు. ఓట్ల కోసం అధికారం కోసం పగటి వేషాలు వేసే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ముస్లిమ్స్ పండగలు ఇఫ్తార్, క్రిస్టియన్స్ కు గిఫ్టులు ఇవ్వడాన్ని హిందువులు నిషితంగా గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి గోరి కట్టడం కాయమన్నారు. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసినందుకు పోలీసులు భౌవిషత్ లో మూల్యం చెల్లుంచుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కాకినాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నిల్వ చేసిన చికెన్, మాంసం గుర్తింపు

:కాకినాడలో సీజన్ 5 రెస్టారెంట్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఈ రెస్టారెంట్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు సహా రెవెన్యూ, మున్సిపల్, హెల్త్, సివిల్ సప్లైస్ విభాగాల అధికారులు సోమవారం ఆకస్మికంగా దాడులు చేశారు. రెస్టారెంట్‌లో వినియోగదారులకు నిల్వ చేసిన మాంసం వడ్డిస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో కిలోలకొద్దీ చికెన్, ఫ్రై శాంపిల్స్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. నిల్వ మాంసం కావడంతో అన్నింటినీ సీజ్ చేసినట్లు తెలిపారు. నిల్వ మాంసాన్ని కస్టమర్లకు ఎలా వడ్డిస్తారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రెస్టారెంట్‌లో అపరిశుభ్ర వాతావరణం ఉండటాన్ని కూడా అధికారులు తప్పుబట్టారు. ఈ చర్యలతో రెస్టారెంట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇటీవల ప్రత్తిపాడులో జంతుకొవ్వుతో నూనె తయారు చేస్తూ ఓ ముఠా పట్టుబడిన ఘటన మరువకముందే కాకినాడ రెస్టారెంట్ నిర్వాహకుల మోసం వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. కాకినాడలోని అనేక హోటల్స్‌లో తరచూ ఆహార కల్తీ జరుగుతోందనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దాడులు చేస్తున్నారు.

# ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి

**- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ**
**- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని, అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన్' కు అధిక ప్రాధాన్యతని స్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ..'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై అధికారులు శివకాశీకి
వెళ్లి అధ్యయనం చేసిరావాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది పనితీరు బాగుంది. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలి. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి, నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలి. అన్ని శాఖల పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అన్నారు.

భారతీయ వెలుగు
మంగళవారం మార్చి 03, 2026

## ఎల్.ఎల్.బి పరీక్షలు వాయిదా వేయాలి

» కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 2**
ఈనెల 05-03-2026 నుండి 13-03-2026 వరకు జరుగే ఎల్ ఎల్ బి 5వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ సతీష్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు ఉండటం వలన కరీంనగర్ పరీక్ష సెంటర్లలో కరీంనగర్ జిల్లా వాళ్లే కాక పక్క జిల్లాల వారు దూర ప్రాంతాల వారు కూడా వస్తారనీ ,ఉపవాస దీక్షలు పరీక్షల సమయం మధ్యానం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకనీ , చాల దూర ప్రాంతాల నుండి రావాలనీ ,ఉపవాస దీక్షలో ఉండే వారికి ప్రయాణం చాలా ఇబ్బంది గా ఉంటుంది కావున పరీక్షల సమయం ఉదయం 10 నుండి మధ్యానం 01వరకు , ఈనెల 20-03-2026 తర్వాత పరీక్షలు పెట్టాలని రిజిస్టర్ సతీష్ కుమార్ కి వినతి పత్రం రూపంలో కోరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్ లయాఖ్ ఖాద్రీ మొహమ్మద్ కలిమొద్దీన్ మొహమ్మద్ సలీం అబ్దుల్ బారీ ఎండీ బషీర్ ఆరిఫ్ ఖాన్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పదవీకాలంపై ప్రజలకు స్పష్టత ఇవ్వండి

» గెలిచిన నాటినుండి కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంపై కౌన్సిలర్ల ఆగ్రహం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ చైర్మన్ పదవి కాలం పై ప్రజలకు అధికారిక స్పష్టత ఇవ్వాలని, ఫిబ్రవరి నెలలో కౌన్సిల్ సమావేశం ఎందుకు నిర్వహించలేదో తెలపాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు రామతీర్థపు మాధవి, వాసాల లావణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఒక్క సమావేశం కూడా జరపకపోవడం తగదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన కోసం కౌన్సిల్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మారం కుమార్, కొండ కనుకయ్య, సలీమ్, కందుల క్రాంతి కుమార్, జోగిని శంకర్, గూడూరు మధు, నిమ్మశెట్టి రాజు, రేగుల రాజేశం, పబ్బ మహేష్, మంతెన సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో నెలరోజుల పాటు నిషేధాజ్ఞలు

» పట్టణ సిఐ బి. వీరప్రసాద్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల శాంతి భద్రతల దృష్ట్యా 01-03-2026 అర్ధరాత్రి నుంచి 31-03-2026 వరకు నెల రోజులపాటు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని టౌన్ సిఐ బి. వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ చట్టం--1861 రూల్ 30 ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేశామని,అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిషేధం. ప్రమాదకర ఆయుధాలు తీసుకెళ్లడం, గుంపులుగా చేరడం, లౌడ్‌స్పీకర్లు/డీజేలు వినియోగించడం నిషిద్ధం. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె నిర్మాణం...

- భారతీయ వెలుగు వార్తకు స్పందన
- సెస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యానగర్ ప్రజలు



**భారతీయ వెలుగు ప్రతినిధి -- వేములవాడ**
వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు 11వ వార్డు విద్యానగర్ ఉర్దూ మీడియం పాఠశాలకు వెళ్లే రహదారి మూలమలుపు వద్ద ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌పై "ప్రమాదపు అంచుల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్" అనే శీర్షికతో ఫిబ్రవరి 28న భారతీయ వెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. సోమవారం సంబంధిత సెస్ అధికారులు అక్కడికి చేరుకుని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఇనుప కంచె నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, స్థానిక ప్రజలకు ఉన్న ప్రమాద భయం తొలగిపోయిందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ప్రజల సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన భారతీయ వెలుగు పత్రికకు, వెంటనే స్పందించి కంచె నిర్మాణం పూర్తి చేసిన సెస్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ పార్లమెంటు స్థాయి సంసద్ క్రీడ మహోత్సవం ఘన ప్రారంభం -- హుజురాబాద్‌లో క్రీడా జ్వాల





**భారతీయ వెలుగు ప్రతినిధి మర్చి 02**
కరీంనగర్ పార్లమెంటు స్థాయి సంసద్ క్రీడ మహోత్సవం హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహోత్సవాన్ని ఏసీపి మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి పోటీలను అధికారికంగా ఆరంభించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు.
మండల విద్యాధికారి వీడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావనలను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమం కన్వీనర్ కనుమల్ల గణపతి, కోఆర్డినేటర్ డాక్టర్ నర్సింహారాజు మాట్లాడుతూ సంసద్ క్రీడ మహోత్సవం ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే మంచి వేదిక లభిస్తోందని తెలిపారు.ఆకుల రాజేందర్, నరెడ్ల చైతన్య రెడ్డి, లావణ్య తమ ప్రసంగాల్లో క్రీడలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి సానుకూల దిశగా నడిపిస్తాయని పేర్కొన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, గంగిశెట్టి రాజు మాట్లాడుతూ యువతకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, కావడి కుమారస్వామి, ఉపసర్పంచి రమేష్ యాదవ్ తమ గ్రామాల నుండి అధిక సంఖ్యలో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిజెపి కార్యకర్తలు గనిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, టంగుటూరి రాజ్ కుమార్, ఆవుల తిరుపతి, బచ్చు శివన్న, పొనగంటి రవికుమార్, నాగుల శ్రీనివాస్, సిరియాల విజయ్ తదితరులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు.పీఈడీలు, పీటీల ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రికెట్ వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి క్రీడా విభాగంలో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.
గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని జిల్లా, రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లడం ఈ మహోత్సవం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు స్పష్టం చేశారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.
హుజురాబాద్‌లో ప్రారంభమైన ఈ సంసద్ క్రీడ మహోత్సవం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుందని పాల్గొన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జమ్మికుంటలో పారిశుధ్య పనులపై చైర్మన్ సమీక్ష -- ఫ్లైఓవర్ వద్ద ప్రమాద స్థలం పరిశీలన





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 2**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్న సమయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆకస్మికంగా పర్యటించి పనుల పురోగతిని సమీక్షించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, డ్రైనేజీలు, కాల్వలు, చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలిస్తూ పరిశుభ్రత కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు, కార్మికులకు సూచించారు.
ప్రత్యేకంగా మెయిన్ రోడ్డుపై పనులు నిర్వహిస్తున్నప్పుడు వాహన రాకపోకలు అధికంగా ఉంటాయని, కాబట్టి అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వర్తించాలని కార్మికులకు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు రిఫ్లెక్టివ్ జాకెట్లు, గ్లౌజులు, మాస్కులు వంటి భద్రతా సామగ్రి తప్పనిసరిగా ఉపయోగించాలని ఆదేశించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్మికుల భద్రతే మున్సిపాలిటీకి ముఖ్యమని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ఇటీవల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై జరిగిన బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని చైర్మన్ పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై సంబంధిత అధికారులతో చర్చించి, రహదారి పరిస్థితులు, సైన్ బోర్డులు, లైటింగ్ వ్యవస్థలను సమీక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్ పై రాత్రివేళలలో సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర మలుపుల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజల ప్రాణ భద్రత కూడా సమానంగా ముఖ్యమని పేర్కొంటూ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి జమ్మికుంటను శుభ్రమైన, సురక్షితమైన పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ పర్యటనతో కార్మికుల్లో ఉత్సాహం నెలకొని, పనులను మరింత బాధ్యతతో నిర్వహించేందుకు కట్టుబడ్డామని వారు తెలిపారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 2**
కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన చిత్ర మిశ్రా ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, జిల్లా ఉద్యోగుల తరపున హృదయపూర్వక అభినందనలు , శుభాకాంక్షలు తెలియజేశి తెలంగాణ ఎన్జీవోల సంఘం 2026 సంవత్సర డైరీని అందజేశారు. మార్చి 7వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్జీవోల సంఘ భవనం, మంకమ్మతోటలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ని సాదరంగా ఆహ్వానిస్తూ మహిళా దినోత్సవం రోజున మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై కూడా చర్చించారు.
మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరవుతానని సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ,కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి ,జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ ,రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, మహిళా నాయకులు శారద, సునీత ,సబితా ,పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ ,కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు ,నాయకులు కోట రామస్వామి, శంకర్ ,రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి ,పాలవేడు శ్రీనివాస్, విజయలక్ష్మి ,హరిప్రియ ,శైలజ, సరిత ,స్వర్ణలత ,రాజేష్, కరుణాకర్ ,లవ కుమార్ ,ప్రదీప్, పాండు ,మల్కా రాజేశ్వరరావు, నగేష్ గౌడ్ ,శంషుద్దీన్ ,కయ్యం శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

# హోలీ పండుగను సురక్షితంగా జరుపుకోవాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. వేడుకల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున విస్తృత భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొంటూ, ర్యాష్ డ్రైవింగ్, స్టంట్లు, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బలవంతంగా రంగులు వేయడం, మహిళలను వేధించడం, అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కూడా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హోలీ అనంతరం చెరువులు, లోతైన నీటి ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, మతసామరస్యంతో పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

# ఇష్టానుసారంగా నామినేట్ పదవులను ఇవ్వడం ఎంతవరకు సమంజసం శెట్టిపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్వేత వెంకట్ రెడ్డి

**జాతీయభూమి వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 2**

తెలంగాణ రాష్ట్రంలో పంటల నమోదు సర్వే కోసం ప్రతి గ్రామానికి ఒక వాలంటీర్ను నియమించిన కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ నిర్ణయించింది దీనికి టెన్త్ నుండి డిగ్రీ లేదా అంతకుమించి చదువు చదివిన కార్యకర్తలుకాంగ్రెస్ పార్టీలో ఉన్నారని పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్న కూడా మధ్యలో వచ్చినటువంటి కార్యకర్తలకు శెట్టిపల్లి గ్రామ వ్యవసాయ వాలంటీర్ గా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని శెట్టిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్వేత వెంకట్ రెడ్డి ఆరోపించారు ఆయన భారతీయ వెలుగు ప్రతినిధి తీర్చడానికి ద్వారా మాట్లాడుతూ వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు పత్రిక ముఖంగా తెలియజేయునది వెల్దుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ నా మరుగుపాలు లేకుండా పోతున్నటువంటి సందర్భాలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభిమానంతో పార్టీ క్రైమ్ చేయలేమని కాంగ్రెస్ పార్టీ తమ వ్యయంగా కాంగ్రెస్ పార్టీ అంటే తమకు ఎంతో అభిమానమని అందువలనే ఎటువంటి పదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని నేడు కేంద్ర ప్రభుత్వం







వ్యవసాయ వాలంటీర్లను నియమిస్తున్నటువంటి పదవులను ఎవరో ఎప్పుడు పార్టీలకు వచ్చాడా కూడా తెలియని అనామకులకు అలాంటి పనులను అప్పజెప్పడం ఎంతవరకు న్యాయమని పత్రిక ముఖంగా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నాను అని వారు తెలియజేశారు ఈ విషయంపై పార్టీ పెద్దలకు అందరికీ

చెప్పడం జరిగిందని ఎవరైనా ఇప్పటివరకు స్పందన అనేది ఇవ్వకుండా వారికి ఇష్టానుసారంగా పార్టీకి అందంగా వ్యవహరిస్తూ ఎవరో అనామికుడికి పదవులను అంట చెబితే ఎండ తరబడి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన తమకి ఇప్పటికీ ఎటువంటి పనులను ఇవ్వలేదని ఎప్పుడు ఏనాడు కూడా ఏ పదవులను ఆశించలేని తమకు తమకు సంబంధించిన వ్యక్తికి వ్యవసాయ వాలిండర్ పదవి ఇవ్వాలనేది మా మనవి అని వారు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మనవిలు చేసిన కూడా ఫలితం లేకుండా పోయిందని నిరాశతో తాము ఎన్ని సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండాను పోసిన ఫలితం శూన్యమైన గత బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వారే నేడు పరిపాలన సాగిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మళ్లీ వారికి పదవులు ఇవ్వడం లో చాకచక్యం ఏమిటంటే పదవుల కోసం పార్టీ మారిన వారికి అధికార పార్టీ నాయకులు పదవులను ఇస్తారు అనడానికి నిదర్శనం శెట్టిపల్లి గ్రామ వ్యవసాయ వాలంటరీ పదవిఅని వారు ఆరోపించారుపార్టీ పెద్దలకు అందరికీ చెప్పడం జరిగింది దేనికి ఎవరు కూడా స్పందించడం జరగలేదు బీఆర్ఎస్ కార్యకర్తకు ఇవ్వడం జరుగుతుంది అలాంటప్పుడు కాంగ్రెస్ కార్యకర్త జెండా ఎత్తడం ఎందుకు మోయడం ఎందుకు కాంగ్రెస్ కార్యకర్త కాకుండా ఈ రోజు శెట్టిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తకు నామినేట్ పోస్టు ఇవ్వడం జరుగుతుంది ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ జెండా వచ్చినందుకు చాలా బాధనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారుఈ పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీగా కార్యకర్తను ఏలైన చేసినవాళ్లు వచ్చి కాంగ్రెస్ లో కలిసి మల్ల వాళ్ళది పెత్తనం చేయడం జరుగుతుందనిఇదే కాంగ్రెస్ కార్యకర్త ఆరోజు లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఎక్కడుంటుంది ఎక్కడ ఉంటుందే చాలా ఆలోచన చేయండి నాయకులు గ్రామంలో ఏజెంట్ లేని కాంగ్రెస్ పార్టీని విజయాల ఈరోజు మంచి సీట్లకు తీసుకొచ్చింది అయినా కాంగ్రెస్ పెద్దలు మనకు విలువ ఇవ్వడం జరుగుతుంది దీని తీవ్రంగా ఖండిస్తున్నామని రేపొద్దున కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తారు తెలియలేని అయోమయ పరిస్థితులు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడుతున్నాయని దీని గురించి చాలా ఆలోచించ గల విషయమని వారు తెలియజేశారు పార్టీ మార్చి నాయకులు వస్తారుపోతారు అని అసలు సిసలైన నాయకులు ఎప్పటికీ ఒకే పార్టీలో ఉంటాడనీ శ్వేతా వెంకట్ రెడ్డి తెలిపారునేను చాలా సీరియస్ తీసుకుంటున్న నేను చెప్పిన అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థిని ప్రకటిస్తే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయి త్వరలో పార్టీ మారే అవకాశాలుంటాయి కాంగ్రెస్ పార్టీ పదేళ్లు కాదు నేను ఎప్పుడు కాంగ్రెస్ వాడిని నా మాట అన్నాడు అన్నప్పుడు ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినందుకు చాలా బాధపడుతున్నారు ఇలాంటి పరిస్థితి వస్తదని ఊహించలేను నేను జీవించుకోలేకపోతున్నానని కాంగ్రెస్ జెండా వదుల లేను కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి ఇప్పుడు బాధపడుతున్న మనీకాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చినంక మన నాయకుల తీరు చూసి నాకు ఇప్పుడు బాధ అనిపిస్తుంది అప్పుడు ఇంకా న్యాయం ఉండే పోరాడుతున్నామని పోరాడు పరిస్థితి వచ్చింది ఇలాంటి పరిస్థితి ఉంటే కాంగ్రెస్ పార్టీజెండా జెండా వదలడానికి తాను సిద్ధంగా ఉన్నామనికాంగ్రెస్ పార్టీకి ఎవ్వరు లేనప్పుడు నిలబెట్టిన కాంగ్రెస్ జెండా నేను వదిలిపెట్ట లేను ఏ నాయకుడు నాకు సహరించ లేకున్నా కచ్చితంగా పోరాడుతా పోరాట శక్తి కాంగ్రెస్ కార్యకర్త శెట్టిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్వేత వెంకటరెడ్డి తెలిపారు

# ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**– కెరియర్ కోషంట్ కంపెనీ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం**

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 2**

ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), కరీంనగర్ కెరియర్ కోషంట్ కంపెనీ మధ్య విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, శిక్షణ , ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థుల కోసం ఇన్ఫోసిస్ ఫ్రీ ట్రైనింగ్ , ప్లేస్మెంట్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి కోర్సులు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలు , ఉపాధి మార్గదర్శక సేవలను అందించేందుకు రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు



ప్రముఖ ఐటీ సంస్థల సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ , మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఐబీఎం సంస్థల సర్టిఫికేషన్ కోర్సులు, అలాగే కృత్రిమ మేధస్సు , రోబోటిక్స్ రంగాల్లో ఉన్న ఉద్యోగావకాశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ శిక్షకుడు పి. అశోక్ మాట్లాడుతూ, ఇన్ఫోసిస్ సంస్థ అందిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఆధునిక సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా AI , రోబోటిక్స్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని, సరైన శిక్షణతో విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీ చేయగలరని అన్నారు.

కార్యక్రమంలో కెరియర్ కోషంట్ ట్రైనర్ తాళ్లపల్లి అశోక్, టీఎస్ కేసి సమన్వయకర్త డాక్టర్ బి. సతీష్ కుమార్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హర్ జ్యోతి కౌర్, కెరియర్ గైడెన్స్ కోఆర్డినేటర్ కే. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ, సర్టిఫికేషన్, ప్లేస్మెంట్ అవకాశాలు విస్తరించనున్నాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ , ఆద్యాపక బృందం కోరారు.

# దర్గా తొలగింపు పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు

**ప్రతివాదులు ఈనెల 13 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న దర్గా తొలగింపుపై దాఖలైన డబ్ల్యూపి నెంబర్ 6246/2026 కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన పూర్వ ఉత్తర్వులను రద్దు చేసింది. సోమవారం ఈ కేసులో హైకోర్టులో జరిగిన వాదోపవాదాల్లో వేములవాడ పట్టణానికి చెందిన రాజన్న భక్తులు గడప కిషోర్ రావు, రేగుల రాజకుమార్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. దర్గా ఇప్పటికే ముతవల్లి, స్టేక్హోల్డర్ల అనుమతితో వేరే ప్రదేశంలో పునర్నిర్మాణం పూర్తయిందని అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. దేవాలయ అభివృద్ధి పనుల్లో భాగంగా తరలింపు జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పాత ఉత్తర్వులను కొనసాగించడం సముచితం కాదని కోర్టు పేర్కొంది. అలాగే ఈ నెల 13లోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేదు.

**--బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి**

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 3**

కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేకుండా పోయిందని , మోడీ ప్రభుత్వం క్రీడాకారులను , క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి అన్నారు.

ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం క్రీడా పోటీల్లో బాగా మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో సోమవారం మానకొండూర్ జడ్పి పాఠశాల లో క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి క్రీడాకారులను గుర్రాల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి తో కలిసి పోటీలను ప్రారంభించారు. వాలీ బాల్, కబడ్డీ, ఖో ఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు.క్రీడల్లో



ప్రతిభా పాఠవాలను చూపించిన వారికి విద్యా రంగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు.క్రీడలతో దేహ దారుడ్యం పెరిగుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పై శ్రద్ధ చూపించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.క్రీడలను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ స్థాయిలో ప్రతీ నియోజకవర్గ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇటువంటి క్రీడలను నిర్వహించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లో ఎంపీ లు ముందుకు కొనసాగుతున్నారని, ఆ దిశలోనే స్థానిక ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో ఈ క్రీడలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.క్రీడాల నిర్వహణ పై జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ పర్యవేక్షణ చేశారు.ఇట్టి క్రీడలకు అంపైర్ లు గా సంపత్, అనిల్, శ్రీధర్, వెంకటేష్ అరవింద్ లువ్యవహారించారు.మానకొండూర్ అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, కేశవపట్నం అధ్యక్షులు ఎనుగుల అనిల్, తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, గన్నేరువరం అధ్యక్షులు తిప్పర్తి నికేష్,జిల్లా నాయకులు భాషబోయిన ప్రదీప్, దూలం కిరణ్, బోనాల మోహన్, గడ్డం అరుణ్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, అశ్విన్, ఉషాకోయిల రమేష్, అరెల్లి శ్రీహరి,శీలం కుమార్ యాదవ్,వీరగోని రాజు, రేగూరి సుగుణాకర్, మాదాసు కుమార్, రాచమల్ల శ్రీనివాస్, సాయి లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ నర్సింగ్ ఆఫీసర్లకు -40,000 కనీస వేతనం అమలు చేయాలి

**హైదరాబాద్, మార్చ్ 2 / భారతీయ వెలుగు ప్రతినిధి.**



ప్రస్తుతం ప్రైవేట్ రంగ నర్సింగ్ ఆఫీసర్లకు కేవలం ?12,000 నుంచి ?18,000 వరకు మాత్రమే వేతనం చెల్లించడం తీవ్ర అన్యాయమని రాష్ట్ర అధ్యక్షుడు నక్క సూర్య కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు 10--12 గంటల పని చేయించుకుంటూ ఓవర్టైమ్ లేకపోవడం, PF, ESI అమలు చేయకపోవడం రాజ్యాంగబద్ధ హక్కులకు విరుద్ధమని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లకు కనీసం ?40,000 నెల వేతనం తక్షణమే అమలు చేయాలని, PF, ESI, ఓవర్టైమ్, వారాంతపు సెలవులు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ మరియు ప్రైవేట్ నర్సింగ్ ఆఫీసర్లతో ప్రతి జిల్లాలో సదస్సులు నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణను ఐక్యంగా రూపొందిస్తామని నక్క సూర్య కుమార్ తెలిపారు. నర్సింగ్ వృత్తికి గౌరవప్రదమైన జీవితం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడవెల్లి సురేష్, నోముల సూర్యనారాయణ, అంబేద్కర్, సబిత, శ్వేత తదితరులు పాల్గొని వినతిపత్రం సమర్పించారు.

# కోరా జాన్సన్లో ఘనంగా నెక్సస్ పేరుతో సైన్స్ డే వేడుకలు

**భారతీయ వెలుగు మార్చి 3 కరీంనగర్**

కోరా జాన్సన్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున అతిధులుగా విచ్చేసిన కరీంనగర్ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సి.వి రామన్ ఫోటోకి పూలమలను వేసి కార్యక్రమాన్ని ప్రారంబించగా విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమానికీ అతిధులనీ ఆహ్వానించారు. చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు రిబ్బన్ కట్ చేసి విద్యార్థులు చేసిన ప్రదర్శనలని వాటి పరికల్పనలను వీక్షించారు. ఇందులో బాగంగా విద్యార్థులు మానవునిలోని శరీర బాగాలను అవి పనిచేసే విదానాన్ని ఎకో ఫ్రెండ్లి హౌస్", ప్లాంట్ సెల్, ఎనిమిల్ సెల్, మానవ హృదయం,జేసీబీ ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఇరిగేషన్, భూకంప డిటెక్టర్,సోలార్ మొబైల్ ఛార్జింగ్,భూకంప డిటెక్టర్, రోబో మరియు సైన్స్ మినీ గేమ్లని ఇలా సాధారణ యంత్రాలు మొదలైన రకాల నమూనాలకు వాటి పరికల్పనలని ప్రదర్శించి చూపరులని



ఆకట్టుకున్నారు.విద్యార్థులు గురుంచి సైన్స్ డే , సి.వి. రామన్ గురించి గురించి ప్రసంగాలు ఇచ్చారు. ఈ వేడుకలో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జాన్సన్ పాటశాల ప్రిన్సిపాల్ ఒ డైరెక్టర్ హరిక్రిష్ణ , కోరా పాటశాల ప్రిన్సిపాల్ ఒ డైరెక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ కోరా జాన్సన్ విద్యార్థులు ఇలాంటి నమూనాలను ప్రదర్శించి వారికి విజ్ఞాన శాస్త్రం పై ఉన్న మక్కువను ప్రదర్శించారని



పేర్కొన్నారు. ఇలాంటి ప్రదర్శనలు "పిల్లల్లోని ప్రతిభాపాఠవాలని చదువు పట్ల తమకు గల శ్రద్దని కనబరుస్తుంధని పేర్కొన్నారు.కోరా జాన్సన్ విద్యార్థులని భావి శాస్త్రవేత్తలుగా కావలని ఆకాంక్షించారు.

# కుమ్మెర జాతర ఘటనపై దోషులను శిక్షించాలి

**– ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొంకూరు కుమార్ స్వామి**

**భారతీయ వెలుగు -హుజురాబాద్:**

నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో జరిగిన ఘటనను ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొంకూరు కుమార్ స్వామి తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 18న ఆలయ దర్శన టికెట్ విషయంలో తలెత్తిన వివాదంలో జరిగిన దాడిలో రెండు నెలల పసిబిడ్డ మృతి చెందడం అమానుషమని పేర్కొంది. ఈ ఘటనలో బాధ్యులైన వారిని హత్యా నేరం కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కుల వివక్ష, అగ్రకుల

# హుజూరాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు సన్మానం.

**భారతీయ వెలుగు -హుజూరాబాద్:**



ఎల్ఐసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ని సోమవారం ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి. సమ్మయ్య మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు సమాజ సేవలో ముందుండడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఛైర్‌పర్సన్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఆఫీసర్ బి. హేలు, సెక్రటరీ ఆర్. కుమార్, అసోసియేషన్ సిబ్బంది మేకల ప్రేంకుమార్, ఎమ్. వివేక్, వి. కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే ఎల్ఐసి ఏజెంట్లు ఎమ్. శ్రీనివాస్, భాస్కర్, ఏ. శ్రీనివాస్, స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు

**భారతీయ వెలుగు -కరీంనగర్:**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ డైరీని కలెక్టర్ కు అందించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాదె కరుణాకర్ రావు, నరేందుల ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**భారతీయ వెలుగు , అందోలు (మార్చి 02)**



అందోలు నియోజకవర్గం వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, పోటాపోటీగా వ్యవహరించి వారి ప్రతిభను కనబరిచారు. ప్రధానోపాధ్యాయులుగా భార్గవి, డీఈవోగా ఆర్మాన్, ఎంఈఓ గా జ్యోతిక, కలెక్టర్గా అక్షిత, విద్యాశాఖ మంత్రిగా కౌశిక్, ఉపాధ్యాయులుగా మనీషా, రేణుక, వర్ష, సంకీర్తన, శ్రీ రామ్, విశ్వతేజ, లక్షిత్, నితిన్, మనోహర్, మల్లేష్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రితిన్ రెడ్డి, సంగయ్య మరియు రవీందర్ పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ కు మహిళల ఘన సన్మానం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 02:**
రామగుండం కార్పొరేషన్ లోని 57వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన మహిళా సంఘాల సమైక్య మహిళలు అందరూ కలిసి స్థానిక మహిళా భవన్ లో రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ ని పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి తమ వంతు నుండి సహాయ సహకారాలు అందిస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ ఇచ్చిన హామీకి మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# అమృతేశ్వర ఆలయంలో ఉచిత వైద్య శిబిరం



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 3**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరినగర్ రేకుర్తి అమృతేశ్వర శాఖ ఆధ్వర్యంలో మెడికవర్, శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో అమృతేశ్వర మహాశివాలయం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 150 మందికి పైగా ప్రజలు కంటి పరీక్ష, షుగర్ పరీక్ష, బీపీ, ఈసీజీ పరీక్ష చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యావాహ చామ మహేశ్వర్, నగర సేవా ప్రముఖ్ రామకృష్ణ, అంజన్ సాయి, అఖిలేశ్వర్, జాడి బాల రెడ్డి, సంకిటి శ్రీనివాస్ రెడ్డి,బారీ జితేందర్,లక్ష్మీకాంత రెడ్డి, సతీష్, ధనుష్, అనిల్ ఇతర స్వయంసేవకులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా రాచపల్లి మల్లన్న పల్లి శ్రీ గట్టు మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట మార్చి 2.**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం రాచపల్లి మల్లన్నపల్లి గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో, వైభవంగా కొనసాగుతున్నాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ క్షేత్రం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా, ప్రాంతీయ భక్తుల ఆరాధ్య దైవస్థానంగా ప్రసిద్ధి చెందింది. ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఈసారి మరింత భక్తిరసపూరిత వాతావరణంలో జరుగుతుండగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

దేవాలయం ప్రాంగణం ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో, పూలతో, తోరణాలతో అలంకరించబడింది. ఉదయం మంగళవాయిద్యాల నడుమ సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ గట్టు మల్లన్న స్వామి గంగపట్నం కార్యక్రమానికి దాతలుగా కనుకుల ప్రేమలత -- తిరుపతిరెడ్డి సేవలందించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి గంగపట్నం సమర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దాతల సేవాభావాన్ని గ్రామ పెద్దలు ప్రశంసించి, స్వామివారి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.





అలాగే స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన దాతలుగా ముదుపు సునీత -- బాపురెడ్డి నిలిచారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి అలంకరించిన పట్టు వస్త్రాలు దేవాలయానికి మరింత శోభను చేకూర్చాయి. ప్రత్యేక అలంకరణతో స్వామివారి దర్శనం భక్తులను ఆకట్టుకుంది. భక్తులు "ఓం మల్లన్న" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

ఇక వెండి బాషింగాలను సమర్పించిన దాతలుగా పసునూటి రజిత -- రాములు సేవలందించారు. స్వామివారి ఆలంకారంలో వెండి బాషింగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత పెంచాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం, రథోత్సవం, పాలాభిషేకం, పుష్పాభిషేకం, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. అన్నదానంలో ప్రతి రోజూ వందలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. మహిళలు దీపారాధనలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేస్తున్నారు. యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ భక్తులకు సహకారం అందిస్తున్నారు.

గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాట్లలో సహకరించడం విశేషం. పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు తాగునీటి సదుపాయం, వైద్య శిబిరం వంటి ఏర్పాట్లు సముచితంగా చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. శ్రీ గట్టు మల్లన్న స్వామివారి కటాక్షంతో గ్రామంలో సుభిక్షం, శాంతి, ఐశ్వర్యం నెలకొనాలని ప్రార్థించారు. మరుసటి రోజులలో జరిగే ప్రత్యేక ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. స్వామివారి దర్శనం చేసుకుని పుణ్యఫలాన్ని పొందాలని కోరారు.

సర్వ జనులు సుఖినో భవంతు అంటూ శ్రీ గట్టు మల్లన్న స్వామివారి బ్రహ్మోత్సవాలు మరింత వైభవంగా, భక్తిరసపూరితంగా కొనసాగుతున్నాయి.

# పుల్లూరి సదానందం జన్మదిన సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 2**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న భర్త సదానందం జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో హృదయానికి హత్తుకునే సేవా కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ ఆనందాన్ని సమాజంతో పంచుకోవాలనే ఉద్దేశంతో మార్కెట్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా సిబ్బందికి చీరల పంపిణీ చేసి తన సామాజిక బాధ్యతను చాటిచెప్పారు.జన్మదిన వేడుకలను ఆడంబరంగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని భావించిన చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న ఈ కార్యక్రమాన్ని సాదాసీదాగా కానీ ఎంతో ఆత్మీయంగా నిర్వహించారు. మార్కెట్ యార్డులో ఉదయం ప్రత్యేక ప్రార్థనల అనంతరం మహిళా కార్మికులకు ఒక్కొక్కరికి చీరలను అందజేసి వారి సేవలను కొనియాడారు.

మార్కెట్‌లో ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమిస్తూ మార్కెట్






కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కృషి చేస్తున్న మహిళా సిబ్బంది పాత్ర అమూల్యమని ఆమె పేర్కొన్నారు. రైతులు తెచ్చే పంటల తూకాలు, శుభ్రత, నిర్వహణ, కార్యాలయ పనులు వంటి అనేక విభాగాల్లో మహిళలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మన కుటుంబ సభ్యుల జన్మదినాలను కేవలం కేక్ కట్ చేసి ముగించకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవడం మనందరి బాధ్యత. మహిళా సిబ్బంది మా మార్కెట్‌కు బలమైన స్తంభాలు. వారి కృషిని గుర్తించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను" అని అన్నారు.

మహిళా సాధికారతకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితే కుటుంబం బలపడుతుంది, కుటుంబం బలపడితే సమాజం బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మార్కెట్‌లో పనిచేస్తున్న ప్రతి మహిళ గౌరవంతో జీవించాలని, వారి సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది ఆనందంతో చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "మా గురించి ఆలోచించి మా చేతుల్లోకి చీరలు అందించడం మా పట్ల చూపిన ప్రేమ, గౌరవానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. పలువురు మహిళలు భావోద్వేగానికి లోనై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, సిబ్బంది, అర్థిదారులు, రైతు ప్రతినిధులు పాల్గొని సదానందం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం కూడా నిర్వహించబడింది. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమవడం తనకు ఆనందంగా ఉంటుందని పుల్లూరి స్వప్న పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అవసరమైన వారికి దుప్పట్లు, ఆహార పదార్థాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో ఈ సేవా కార్యక్రమం సంతోషభరిత వాతావరణంలో సాగి, మహిళా సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపింది. కుటుంబ ఆనందాన్ని సమాజ సేవతో కలిపి జరుపుకున్న ఈ జన్మదిన వేడుక అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# తన స్వంత డబ్బుతో గ్రామం అంతటా ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన గాజుల రమేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి కమలాపూర్ మార్చి 2**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

గూడూరు గ్రామానికి చెందిన గాజుల రమేష్ అలియాస్ చిన్న తన స్వంత డబ్బుతో గ్రామం అంతటా ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండా స్వచ్ఛందంగా గ్రామ భద్రత కోసం ముందుకు రావడం గ్రామ ప్రజల్లో ప్రశంసల వర్షం కురిపించింది. గ్రామం పట్ల తనకున్న బాధ్యతాభావాన్ని చాటుతూ తీసుకున్న ఈ నిర్ణయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.





ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి , స్థానిక సీఐ పులిగిల్లా నవీన్ , ఎస్సై దిలీప్ బాలసాని , అలాగే బాలసాని రమేష్ గౌడ్, పల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, మార్కెట్ డైరెక్టర్లు కట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ తౌటం ఝాన్సీరాణి మాట్లాడుతూ, సమాజంలో





శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర అమూల్యమని తెలిపారు. నేరాలను అరికట్టడం మాత్రమే కాకుండా, జరిగే నేరాలను త్వరితగతిన ఛేదించడంలో, ప్రమాదాల సమయంలో నిజానిజాలను వెలికితీయడంలో ఇవి కీలక సాధనమని చెప్పారు. "ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులకు సమానం" అని పేర్కొంటూ ప్రతి గ్రామంలో ఇలాంటి భద్రతా వ్యవస్థలు ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

గ్రామాల్లో యువత మద్యానికి, వృద్ధ వినోదాలకు, బెట్టింగ్‌లకు ఖర్చు చేసే డబ్బును సమాజానికి ఉపయోగపడే పనులకు వినియోగిస్తే గ్రామం సురక్షితంగా మారుతుందని సూచించారు. మన గ్రామం -- మన బాధ్యత అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల పోలీసులకు దర్యాప్తులో ఎంతో సహకారం లభిస్తుందని, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. గ్రామస్థులు పోలీసులతో సమన్వయంగా పనిచేస్తే శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాష బోయిన రమేష్, పాక చంద్రమౌళి, నవీన్, కొండపాక మనీష్, ఎర్రగొల్ల రాజు, వెంగళ శివానందం తదితరులు పాల్గొన్నారు. గ్రామ భద్రత కోసం స్వంతంగా ఖర్చు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గాజుల రమేష్‌ను సభలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

భారతీయ వెలుగు
మంగళవారం మార్చి 03, 2026

# కేరళ స్కూల్ నుండి కౌన్సిలర్ వరకు ఫెరోజ్ ప్రస్థానం

- ఘనంగా సన్మానించిన పాఠశాల కరెస్పాండెంట్ కే ఎస్ బెన్నీ

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 02.**
జమ్మికుంట పట్టణ పురపోరులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి కౌన్సిలర్‌గా ఘన విజయాన్ని సాధించిన ఫెరోజ్‌కు ఆయన విద్యాభ్యాసానికి పునాది వేసిన కేరళ మోడల్ హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. చిన్ననాటి నుండి అదే పాఠశాలలో విద్యనభ్యసించిన ఫెరోజ్‌ను ఆహ్వానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

పాఠశాల కరెస్పాండెంట్ కే . ఎస్ . బెన్నీ మాట్లాడుతూ, "మా పూర్వ విద్యార్థి ఫెరోజ్ చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, నిబద్ధత, వినయంతో చదువుకుని ఉన్నత విద్యను పూర్తిచేసి, ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయ రంగంలో అడుగుపెట్టి, ప్రజల మన్ననలు పొందుతూ కౌన్సిలర్‌గా విజయం సాధించడం మా విద్యాసంస్థకు గర్వకారణం. పార్టీ బీ-ఫారం లేకపోయినా ధైర్యంగా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలవడం అతని పట్టుదలకు నిదర్శనం" అని కొనియాడారు.

ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి సంకల్పంతో, కష్టపడి పనిచేస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని సంపాదించగలడనే విషయానికి ఫెరోజ్ జీవితం ఒక స్పష్టమైన ఉదాహరణగా నిలిచిందని తెలిపారు.







అనంతరం ఫెరోజ్ భావోద్వేగంగా మాట్లాడారు. చిన్ననాటి నుండి చదివిన పాఠశాల అసెంబ్లీలో మళ్లీ పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, తరగతి గదులను సందర్శిస్తూ బాల్యస్మృతులను నెమరేసుకున్నానని అన్నారు. గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ, "నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, సేవాభావం, మంచి వ్యక్తిత్వం అనే విలువలు నాకు ఈ పాఠశాల నేర్పింది. నా జీవితానికి పునాది వేసింది ఈ విద్యాసంస్థే" అని పేర్కొన్నారు.

ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కష్టపడి చదవాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని సూచించారు. క్రమశిక్షణ, మంచితనం, సేవాభావం ఉంటే జీవితంలో ఎన్నో గొప్ప అవకాశాలు లభిస్తాయని అన్నారు. కష్టం లేకుండా ఫలితం దక్కదని, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.

ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొని ఫెరోజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది.

# దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు

- పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 02:**
మాజీ స్పీకర్ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం 8 ఇంక్లైన్ కాలనీ లోని శ్రీపాదరావు చౌరస్తాలో గల ఈపాదరావు విగ్రహానికి 8 ఇంక్లైన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ అధ్యక్షతన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య హాజరై ముందుగా శ్రీపాదరావు విగ్రహానికి గజమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులను అభినందించి- శ్రీపాదరావు సేవలను కొనియాడారు. శ్రీపాదరావు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసి ప్రజల మన్ననలను పొందారని ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మరియు శ్రీపాద ప్రాజెక్టులను నిర్మించి తన ఔన్నత్యాన్ని చాటారని అన్నారు, అలాగే తన తండ్రి బాటలో నడుస్తూ ప్రజలకు అంకితమై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా శ్రీధర్ బాబు కుల, మత భేదాలకు అతీతంగా సేవలందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్నారని కొనియాడారు. అలాగే శ్రీధర్ బాబుతో అనుబంధమున్న ప్రతి నాయకుడు శ్రీపాదరావును గురువుగా, దైవంగా భావించి వారిని అనుసరిస్తున్నారని, నేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రూపులుగా విడిపోకుండా ఐక్యమత్యంతో పనిచేసి ప్రజలకు తమ సేవలను అందిస్తూ వారి గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్యను ఘనంగా సన్మానించి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మారెల్లి రాజిరెడ్డి, శంకర్ నాయక్, అనుమ రాములు దేవనపల్లి చక్రపాణి, నాయకులు సాగంటి శంకర్, దామోదర్ రావు, రాజిరెడ్డి, ముస్తఫా దూళికట్ట సతీష్, శ్రీను, రమేష్, చుక్కల శ్రీను, రమేష్ రెడ్డి, మార్కరాజు, గడ్డం తిరుపతి, మెరుగు రాజేష్, రాకేష్, సారయ్య, నాయక్, మేకల అజయ్, మోత్కు అవినాష్, ఇరికి మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యోదయ స్కూల్ ఘనంగా 33 వ వార్షికోత్సవం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 2**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రముఖ విద్యాసంస్థలలో ఒకటైన విద్యోదయ స్కూల్ 33 సంవత్సరాల విజయవంతమైన విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలు అత్యంత వైభవంగా, విద్యార్థులు--తల్లిదండ్రులు--పూర్వ విద్యార్థుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మహోత్సవాన్ని ప్రారంభించారు. వేదికపై మాట్లాడిన ఆయన "జమ్మికుంటలో విద్యోదయ స్కూల్ అంటే పేద విద్యార్థుల స్కూల్ అనే మంచి పేరు ఉంది. ఆ పేరు ఒక్కరోజులో రాలేదు. వ్యవస్థాపకుడు యేభూషి రామస్వామి ఎన్నో కష్టాలు పడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించి, వారిని ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేశారు. అందుకే ఈ సంస్థకు ప్రత్యేక గుర్తింపు లభించింది" అని పేర్కొన్నారు.









అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 33 సంవత్సరాలుగా విద్యోదయ స్కూల్ నిరంతరంగా సేవలు అందిస్తోందని, వేలాది మంది విద్యార్థులు ఇక్కడి నుంచి చదివి వివిధ రంగాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశంసించారు. విద్య అనేది సమాజాన్ని మార్చే శక్తి అని, పేద--ధనిక తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడం విద్యోదయ ప్రత్యేకత అని అన్నారు.

కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ విద్యోదయ స్కూల్ విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, ఫలితాల పరంగా ఎప్పుడూ ముందంజలో ఉంటుందని కొనియాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

విద్యోదయ స్కూల్ చైర్మన్ ఎభుషి కౌశిక్ మాట్లాడుతూ సంస్థ స్థాపకులు ఎభూషి రామస్వామి ఆశయాలను కొనసాగిస్తూ, భవిష్యత్తులో మరింత ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహోత్సవంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, సాంప్రదాయ నృత్యాలు, సామాజిక సందేశాలతో కూడిన నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అకాడమిక్, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పూర్వ విద్యార్థులను సత్కరించడం కూడా కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రముఖులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద విద్యోదయ స్కూల్ 33 సంవత్సరాల విజయ గాథను ప్రతిబింబించేలా ఈ మహోత్సవం స్మరణీయంగా నిలిచింది.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ క్రయవిక్రాయాల్లో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ స్వప్న సదానందం...



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 2**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాచరణలో భాగంగా చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డును విస్తృతంగా పరిశీలించారు. మార్కెట్‌కు పెద్ద ఎత్తున పత్తి పంట రాకతో సందడి నెలకొనగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అర్థిదారులు, ఖరీదు దారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన చైర్మన్, కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, తూకాల్లో ఎటువంటి అవకతవకలు జరగకూడదని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని స్పష్టం చేశారు. రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు రాకుండా వేగవంతమైన తూకాలు, చెల్లింపులు జరగాలని సూచించారు.

రైతులే దేశానికి వెన్నెముక అని, వారి శ్రమకు సరైన ప్రతిఫలం అందేలా మార్కెట్ కమిటీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పంట దిగుబడులు, ధరల పరిస్థితి, రాకపోకల సౌకర్యాలు, తాగునీటి సదుపాయం వంటి అంశాలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.

**మార్కెట్ ధరలు**
తేది: 02-03-2026
రోజు: సోమవారం
కాటన్ (విడి పత్తి)
మొత్తం క్వింటాల్లు: 296
వాహనాలు: 40
ధరలు (రూ./క్వింటాల్): 7,600 -- 7,400 -- 7,000
కాటన్ బ్యాగ్స్
క్వింటాల్లు: 00
రైతులు: 00
ధరలు: నిల్

ఈరోజు మార్కెట్‌లో ప్రధానంగా విడి పత్తి రాక ఎక్కువగా నమోదైంది. ధరలు నాణ్యత ఆధారంగా నిర్ణయించబడినట్లు అధికారులు తెలిపారు. మంచి నాణ్యత గల పత్తికి గరిష్ట ధర లభించినట్లు సమాచారం.

చైర్మన్ మాట్లాడుతూ, రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా మార్కెట్‌కు పంటను తీసుకురావాలని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం న్యాయమైన ధరలు పొందవచ్చని అవగాహన కల్పించారు. మార్కెట్‌లో శుభ్రత, క్రమశిక్షణ, పారదర్శకత పాటించడంలో అందరూ సహకరించాలని కోరారు.

ప్రత్యేక ప్రకటన:
03-03-2026, మంగళవారం హోలీ పండుగ సందర్భంగా మార్కెట్‌కు సెలవు ప్రకటించబడింది.
తిరిగి పునఃప్రారంభం:
04-03-2026, బుధవారం రోజున మార్కెట్ యథావిధిగా ప్రారంభమగును.
రైతులు తమ పంటల రవాణా ఏర్పాట్లు ఈ తేదీలను దృష్టిలో ఉంచుకుని చేసుకోవాలని మార్కెట్ కమిటీ విజ్ఞప్తి చేసింది. రైతుల అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని చైర్మన్ పుల్లూరి స్వప్న సదానంద పునరుద్ఘాటించారు.

# మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 2**
జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో మరో ముఖ్యమైన అడుగుగా పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలో పరిశుభ్రత కార్మికులు పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కార్మికులు ప్రతిరోజూ వర్షం--ఎండ తేడా లేకుండా శ్రమిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా పాత మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో వ్యాపార కేంద్రాలు, రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రజలకు సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించి ఈ నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నిర్మాణంలో పురుషులు మరియు మహిళలకు వేర్వేరు విభాగాలు, తాగునీటి సౌకర్యం, శుభ్రత కోసం నీటి ట్యాంకులు, హ్యాండ్‌వాష్ సదుపాయాలు, ప్రత్యేకంగా పరిశుభ్రత కార్మికుల కోసం విశ్రాంతి గది వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆధునిక నమూనాలో, దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా నాణ్యమైన నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రజలు ఈ సదుపాయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, మున్సిపాలిటీకి సహకరించాలని పిలుపునిచ్చారు.



పట్టణ అభివృద్ధి క్రమంలో ఇప్పటికే రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య పనుల బలోపేతం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాచెర్ల రాజు, శ్రావణ్ కుమార్, రాము, చిన్నాల శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఈ మరుగుదొడ్ల నిర్మాణం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా మహిళలకు మరియు వృద్ధులకు ఇది ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా కార్యక్రమానికి హాజరై మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మొత్తంగా జమ్మికుంట పట్టణంలో పరిశుభ్రత మరియు ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ఈ మరుగుదొడ్ల నిర్మాణం కీలకమైన అడుగుగా నిలుస్తుందని, పట్టణ అభివృద్ధి దిశగా మున్సిపాలిటీ కట్టుబాటును ప్రతిబింబిస్తున్నదని పలువురు అభిప్రాయపడ్డారు.

# అయ్యప్పా స్వామి దేవాలయం జమ్మికుంట సప్తవింశతి 27వ వార్షికోత్సవ మహోత్సవాల ఆహ్వానం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 02**
స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర పాల్గుణ బహుళ పాడ్యమి,
తేదీ: 04-03-2026, బుధవారం
ఉత్తర నక్షత్ర శుభ ముహూర్తమున
జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 27వ వార్షికోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, వేదఘోషల నడుమ ఘనంగా నిర్వహించబడనున్నాయి.

ఇరవై ఏడు సంవత్సరాలుగా భక్తుల అచంచల విశ్వాసంతో, అయ్యప్ప స్వామి కృపాకటాక్షంతో ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందుతున్న ఈ దేవాలయం వార్షికోత్సవాన్ని భక్తి ఉత్సాహాలతో ఆహ్వానిస్తోంది. ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడుతూ, పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాల కాంతులతో మహోత్సవ వాతావరణం నెలకొననుంది. స్వామి నామస్మరణతో, భజనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక మాధుర్యంతో మార్మోగనుంది.




పూజా కార్యక్రమాల విశేషాలు
ఉదయం 5.00 గంటలకు -- సుప్రభాతం, స్వామి నామస్మరణ
ఉదయం 8.00 గంటలకు -- గణపతి పూజతో కార్యక్రమారంభం
పుణ్యాహవాచనం
సర్వతో మండపారాధన
అష్టోత్తర కలశ పూజ
గణపతి హోమం
నవగ్రహ రుద్ర హోమం
జయాది హోమం
బలిహరణ
మహాపూర్ణాహుతి
అనంతరం అయ్యప్ప స్వామివారికి అష్టోత్తర కలశ ఘటాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును. విశేష ద్రవ్యములతో అష్టాభిషేకం నిర్వహించబడగా భక్తులు ప్రత్యక్షంగా దర్శించి పుణ్యఫలాన్ని పొందగలరు.

ఈ మహోత్సవ కార్యక్రమమంతా ఆలయ ప్రధానార్చకులు, కృష్ణ యజుర్వేద స్మార్త పండితులు, బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించబడును. వేద పండితుల మంత్రోచ్చారణలతో హోమ కార్యక్రమాలు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నాయి.

మధ్యాహ్నం 1.00 గంటలకు మహా అన్నప్రసాద వితరణ జరుగును. స్వామి ప్రసాదాన్ని స్వీకరించి భక్తులు దివ్యానుభూతిని పొందగలరు.

ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పట్టణ ప్రజలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారు. భక్తులు ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తమ అమూల్య సమయాన్ని కేటాయించి స్వామివారి దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందవలసిందిగా మనవి.

అయ్యప్ప స్వామి అనుగ్రహంతో కుటుంబాల్లో ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ ప్రతి భక్తుడు పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రార్థిస్తోంది.

సర్వే జనాః సుఖినో భవంతు
లోకాస్సమస్తాః సుఖినో భవంతు
అయ్యప్ప సేవా సమితి
జమ్మికుంట

# నేడు హోలి హోలీ.. సరదాల రంగేళీ!

» సందడి వెనుక ప్రమాదం.. జరభద్రం
» నిపుణుల సూచనలు పాటిస్తే సరి..
» డాక్టర్ ఎం. మనోజ్ రెడ్డి మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్ సీ, ముషీరాబాద్





**భారతీయ వెలుగు హైదరాబాద్, మార్చి 02**
"హోలీ" రంగుల పండుగ; ఈ పండుగ అనేది వివిధ రంగుల మధ్య ఆనందం, ఐక్యత, సంతోషాలను జరుపుకునే ఉత్సవం. అయితే, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే హోలీ రంగులు చర్మం మరియు జుట్టుపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. కాబట్టి శాశ్వత నష్టం భయంలేకుండా పండుగ ఆనందాన్ని ఆస్వాదించేందుకు ముందస్తు మరియు అనంతర సంరక్షణ చాలా అవసరం.

హోలీ రంగుల వల్ల కలిగే ప్రమాదాలు -- అవగాహన
హోలీ సమయంలో ఉపయోగించే తక్కువ ధరలో లభించే సింథటిక్ రంగుల్లో సీసం , పాదరసం , అస్బెస్టాస్ వంటి హానికర రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి కింది సమస్యలకు దారితీయవచ్చు:

1. చర్మ రాపిడి మరియు అలర్జీలు
సింథటిక్ రంగులలోని కఠిన రసాయనాలు చర్మం యొక్క సహజ పీహెచ్ సమతౌల్యాన్ని దెబ్బతీస్తాయి. దీని వల్ల దద్దుర్లు, మంట, ఎర్రదనం, తీవ్రమైన సందర్భాల్లో రసాయన దహనం కూడా కలగవచ్చు.

2. పొడితనం మరియు నీరసం
రంగుల్లోని రసాయనాలు చర్మం మరియు జుట్టులోని సహజ తైలం ను తొలగిస్తాయి. దీని వల్ల చర్మం పొడిగా మారి, పొరలు వదలడం మరియు సున్నితత్వం పెరగడం జరుగుతుంది.

3. జుట్టు నష్టం
హోలీ రంగులలోని రసాయనాలు జుట్టు కేరటిన్ నిర్మాణాన్ని బలహీనపరుస్తాయి. దీని ఫలితంగా జుట్టు విరగడం, స్ప్లిట్ ఎండ్స్ రావడం, మెరుపు తగ్గడం జరుగుతుంది. తల చర్మానికి రాపిడి కలగవచ్చు.

4. కళ్లకు రాపిడి
కళ్లలోని మృదువైన కణజాలం రసాయనాలకు అత్యంత సున్నితమైనది. రంగులు కళ్లలో పడితే మంట, ఎర్రదనం, నీరు కారడం, తీవ్రమైన సందర్భాల్లో కార్నియా గాయాలు లేదా తాత్కాలిక చూపు సమస్యలు కలగవచ్చు.

హోలీ రంగుల నుంచి చర్మాన్ని ఎలా రక్షించాలి?
ఏ. హోలీకి ముందు చర్మ సంరక్షణ

1. నూనె రాయడం
కొబ్బరి నూనె, బాదం నూనె, ఆవ నూనె వంటి సహజ నూనెలతో శరీరమంతా రాయాలి. ఇది చర్మంపై ఒక రక్షణ పొరను ఏర్పరచి రంగులు లోపలికి చొచ్చుకుపోకుండా కాపాడుతుంది. చెవుల వెనుక, మెడ, మడతల ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

2. మాయిశ్చరైజర్ ఉపయోగించడం
హయాలురానిక్ యాసిడ్, సెరమైడ్స్, గ్లిసరిన్ వంటి పదార్థాలు ఉన్న గట్టి మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. ఇది చర్మాన్ని తేమతో నింపి రసాయనాల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

3. సన్‌స్క్రీన్
ఎస్ పీ ఎఫ్ 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న బ్రాడ్-స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్ ఉపయోగించాలి. ప్రతి రెండు గంటలకు ఒకసారి మళ్లీ రాయాలి.

4. గోళ్ల సంరక్షణ
డార్క్ నెయిల్ పాలిష్ రాసుకోవడం వల్ల రంగులు గోళ్లపై ముద్ర పడకుండా ఉంటుంది. క్యూటికల్స్‌పై పెట్రోలియం జెల్లీ రాయడం మంచిది.

5. లిప్ బామ్
ఎస్ పీ ఎఫ్ ఉన్న లిప్ బామ్ ఉపయోగించడం వల్ల పెదవులు పొడిబారకుండా మరియు రసాయనాల నుంచి రక్షించబడతాయి.

బీ. హోలీ తరువాత చర్మ సంరక్షణ

1. మృదువైన క్లెన్సర్ ఉపయోగించండి
సల్ఫేట్-రహిత, మైల్డ్ క్లెన్సర్‌తో రంగులు తొలగించాలి. కఠినమైన సబ్బులు, స్క్రబ్‌లు వాడకండి.

2. నూనె తొలగించడం
హోలీ ముందు రాసుకున్న నూనెను సున్నితమైన క్లెన్సర్‌తో తొలగించాలి.

3. లోతైన మాయిశ్చరైజింగ్
తేమ కోల్పోయిన చర్మానికి గట్టి మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. పొడిగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

4. రాపిడిని తగ్గించడం
అలోవెరా జెల్ లేదా కాలమైన్ లోషన్ ఉపయోగించాలి. చల్లటి కంప్రెస్ ఉపయోగించడం వల్ల ఎర్రదనం తగ్గుతుంది.

5. వేడి నీరు వాడకండి
రంగులు కడిగేటప్పుడు గోరువెచ్చని నీటిని మాత్రమే ఉపయోగించాలి.

6. హైడ్రేటింగ్ ఫేస్ ప్యాక్
తేనె మరియు అలోవెరాతో తయారుచేసిన ఫేస్ ప్యాక్ చర్మాన్ని తేమతో నింపుతుంది.

హోలీ రంగుల నుంచి జుట్టును ఎలా రక్షించాలి?
ఏ. హోలీకి ముందు జుట్టు సంరక్షణ

1. నూనె మసాజ్
కొబ్బరి, ఆలివ్ లేదా ఎరండ నూనెతో తల మరియు జుట్టుకు మసాజ్ చేయాలి.

2. జుట్టు కట్టుకోవడం
జుట్టును బన్ లేదా జడగా కట్టుకోవడం వల్ల రంగుల ప్రభావం తగ్గుతుంది.

3. హెయిర్ సీరమ్
హెయిర్ సీరమ్ రాయడం వల్ల జుట్టు పై రక్షణ పొర ఏర్పడుతుంది.

4. తల కప్పుకోవడం
స్కార్ఫ్ లేదా టోపీతో జుట్టును కప్పుకోవచ్చు.

బీ. హోలీ తరువాత జుట్టు సంరక్షణ

1. గోరువెచ్చని నీటితో కడగండి
మొదట గోరువెచ్చని నీటితో జుట్టును బాగా కడగాలి.

2. మైల్డ్ షాంపూ
సల్ఫేట్-రహిత మృదువైన షాంపూ ఉపయోగించాలి. అవసరమైతే రెండు సార్లు కడగాలి.

3. డీప్ కండిషనింగ్
డీప్ కండిషనింగ్ మాస్క్ లేదా హెయిర్ ప్యాక్ కనీసం 30 నిమిషాలు ఉంచాలి.

4. హెయిర్ సీరమ్
తడి జుట్టుకు సీరమ్ రాసి చిక్కులు తొలగించాలి మరియు మెరుపు ఇవ్వాలి.

5. హీట్ స్టైలింగ్ నివారించండి
కొన్ని రోజులు హెయిర్ డ్రైయర్ లేదా స్ట్రెయిటెనర్ వాడకండి.

6. సహజ రిన్స్
నిమ్మరసం లేదా ఆపిల్ సైడర్ వెనిగర్‌తో జుట్టు కడిగితే మిగిలిన రంగులు తొలగించవచ్చు.

హోలీ పండుగను సంపూర్ణంగా ఆస్వాదించండి కానీ ఈ సూచనలు మాత్రం పాటించండి. తద్వారా మీతో పాటుగా మీ ప్రియమైన వారు కూడా సురక్షితంగా ఉండగలరు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి ఉంటే... బిల్లు పెట్టాలి

▪ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిగా అమలు చేయాలి
▪ రాహుల్ గాంధీకి రాజేందర్ పటేల్ గౌడ్ బహిరంగలేఖ



**భారతీయ వెలుగు హైదరాబాద్, మార్చి 2**
కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించేలా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రానున్న బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్ లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి బీసీ డిమాండ్లపై రాజేందర్ పటేల్ గౌడ్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా రాజేందర్ పటేల్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగనన జరిగి, జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా దక్కాలన్న రాహుల్ గాంధీ నినాదాన్ని, ఆచరణలో చూపించడానికి తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక న్యాయానికి ఒక మోడల్ గా రాహుల్ గాంధీ చేయాలని ఆయన కోరారు
అతి త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీకి, రెండవది ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి సంబంధం లేని వారిని, ఇప్పటికే తమ జనాభా దామాషా కంటే ప్రాతినిధ్యం ఎక్కువగా రాజకీయంగా ఉన్న అగ్రకులాలకు అవకాశం ఇవ్వకుండా బీసీలకే ఇవ్వాలని ఆయన కోరారు
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టులలో, ప్రభుత్వ కాంట్రాక్టులలో, రాష్ట్ర బడ్జెట్ లో, అన్ని స్థాయిలోనూ తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించే పేద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈబీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ ఆదేశించాలని ఆయన కోరారు ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల ఆధిపత్య వర్గాల దాడిలో రెండు నెలల పసికందు మరణించిన విషయంలో రాహుల్ గాంధీ తక్షణమే జోక్యం చేసుకొని నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని, బీసీ కుటుంబాలను ఆదుకోవాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా బీసీలకు కూడా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని రాజేందర్ పటేల్ గౌడ్ కోరారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా ఉన్న బీసీల ఆకాంక్షలను గౌరవించకపోతే, బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా తగ్గదని, దేశంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి జాబితాల ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా చేరుతుందని రాజేందర్ పటేల్ గౌడ్ హెచ్చరించారు.

## వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

▪ హనుమకొండ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, మార్చి 2**
హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ.అప్పయ్య సోమవారం కొండపర్తి, అయినవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ మందుల పంపిణీ, ఇతర రికార్డులను పరిశీలించారు. మార్చి 31 లోగా ఎన్సీడీ స్క్రీనింగ్ పూర్తి చేయాలని అన్నారు. తనిఖీలో రెండు పీహెచ్సీలలో కూడా టి డి, యాంటీ రేబిస్ వ్యాక్సిన్ మరియు ఆంటీ స్నేక్ వీనం తగినంత మోతాదు అందుబాటులో ఉండడం గమనించడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 డేస్ హెల్త్ మిషన్లో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ,తేదీల షెడ్యూల్ ప్రకారం ప్రజలను స్క్రీనింగ్ క్యాంపులకు ప్రోత్సహించడం అలాగే తగిన పరీక్ష లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే హెచ్ పి వి వ్యాక్సిన్ వచ్చిన తర్వాత 14 సంవత్సరముల బాలికలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు.
ఐనవోలు పీహెచ్సీలో 24/7 మాతా శిశు సేవలు అందించాలని, ఆసుపత్రులకు వచ్చిన పేషంట్స్ తో మర్యాదగా ప్రవర్తించాలని,, వారికి మెరుగైన సేవలు అందించాలని, అధికారులు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని, లేనట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆయనతోపాటు ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ వైద్యాధికారి డాక్టర్ శ్యాం ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

▪ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వేసవిలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష
▪ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, మార్చి 2**
వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత వేసవిలో జరిగిన నీటి వినియోగం, ఎల్ఎండీ నుంచి నీటి అందుబాటు, చలివాగు నుంచి ధర్మసాగర్ పంపు హౌస్‌కు నీటి పంపింగ్, అక్కడి నుంచి జిల్లాకు నీటి సరఫరా వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పరంగా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్నట్లు అధికారులు వివరించారు. జిల్లాకు నీరు సరఫరా అయ్యే మూడు సెగ్మెంట్ల వివరాలు, రోజువారీ సరఫరా స్థితి తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించిన రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులైన్లలో లీకేజీలు లేకుండా ముందస్తు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి సరఫరా కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, ఈఈలు రామాంజనేయులు, రామ్ కుమార్, గాయత్రి, డీఈలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



**భారతీయ వెలుగు బ్యూరో, మార్చి 2**
కెయూలో ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫైనల్ క్రికెట్ పోటీలలో మొదటి బహుమతి పొందిన ఎమ్ సి ఏ డిపార్ట్మెంట్ జట్టుకు రన్నర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ జట్టుకు వరంగల్ మాజీ కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ చేతుల మీదగా బహుమతులు ప్రైజ్ మని అందజేయడం జరిగింది. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి బాగా కష్టపడి చదివి ఉన్నంత తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలన్నారు విద్యార్థులకు క్రీడలతో పాటు చదువు కూడా చాలా ముఖ్యమని తెలిపారు భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు గ్రామీణ ప్రాంతంలో నుండి యూనివర్సిటీ స్థాయికి వచ్చిన ప్రతి విద్యార్థిని అభినందించారు. విద్యార్థులందరూ కాలంతో పాటే పరుగెత్తలని అన్నారు. ఏభివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకారామని క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం ద్వారా విద్యార్థుల్లో స్నేహ భావం పెరుగుతుందనీ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏభివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు అడ్డ రాజేష్ ప్రధాన కార్యదర్శి నర్సింహా ఉపాధ్యక్షులు చెట్టుపల్లి నందకిశోర్ బండారి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప భరత్ ఏభివిఎస్ఎఫ్ నాయకులు వేణు ప్రణయ్ శ్రీను సురేష్ వెంకటేష్ రోజో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు హోళి పండుగ శుభాకాంక్షలు

▪ రాజ్యసభ సభ్యులు రవిచంద్ర



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, మార్చి 2**
రంగుల పండుగ హోలీ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వసంత కాలంలో హిందువులు జరుపుకునే ఈ పండుగ అనాది కాలం నుంచి ఆచారంగా వస్తున్నదని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కాముని దహనం చేసిన తెల్లారి చిన్నా పెద్ద కులాలకు అతీతంగా ఆనందంతో గెంతులేస్తూ ఈ పండుగను జరుపుకుంటారని, మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగులతో ఆకర్షణీయంగా ముగ్గులేస్తారని ఎంపీ రవిచంద్ర వివరించారు.రసాయనాలతో (కెమికల్స్) కూడిన రంగుల జోలికి పోకుండా సహజసిద్ధమైన వాటినే ఉపయోగించాలని,ఈత రాని వాళ్లు చెరువులు, కుంటలు, స్విమ్మింగ్ పూల్స్ కు దూరంగా,గొడవలు పెట్టుకోకుండా ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు యువతకు హితవు పలికారు.ఈ రంగుల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,ఇతర రాష్ట్రాలు,పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది

# ఆరోగ్య ఉసిరి ...



ఈ మధ్య కాలంలో తరచూ జలుబు, దగ్గు, గొంతు మంట, శరీర బలహీనత వంటి సమస్యలు చాలామందిలో కనిపిస్తున్నాయి. ఉసిరిలో ఉన్న విటమిన్ 'సి' వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. శరీరం వైరస్‌లను ఎదుర్కొనే సామర్థ్యం మెరుగవుతుంది. రక్తంలో షుగర్ ఒక్కసారిగా పెరగకుండా సహాయపడుతుంది. అజీర్ణం తగ్గుతుంది. ఉసిరిలో ఫైబర్, ఆంటీఆక్సిడెంట్స్, శరీరంలోని వాపును తగ్గిస్తాయి. అందుకే ఉసిరిని ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి ఉసిరితో ఏమేమి వంటలు చేసుకోవచ్చో తెలుసుకుందాం.



## వేపుడు

కావలసినవి : పెద్ద ఉసిరికాయ ముక్కలు- 2 కప్పులు, కారం- స్పూన్, ఉప్పు- తగినంత, పసుపు- స్పూన్, జీలకర్ర- స్పూన్, వెల్లుల్లి- 4 రెబ్బలు, నూనె- రెండు స్పూన్లు.

తయారీ : ముక్కల్ని తొనలుగా కోసుకోవాలి. పాన్‌లో నూనె వేడిచేసి జీలకర్ర, వెల్లుల్లి వేయాలి. సువాసన రాగానే ఉసిరికాయ ముక్కలు వేసి, బాగా కలపాలి. ఉప్పు, పసుపు వేసి మూతపెట్టి వేయించాలి. చివరగా కాస్త క్రిస్పీగా అయ్యాక కారం వేసి, నిమిషం వేయించి, దించాలి. ఈ వేపుడు పప్పు, చారు, రసంలో సైడ్ డిష్‌గా బాగుంటుంది. పెరుగు అన్నంలో ఇంకా అద్భుతంగా ఉంటుంది.

## రైస్



కావలసినవి: ఉడికించిన అన్నం- 3 కప్పులు, ఉసిరికాయలు- 5, పచ్చిమిర్చి- 3, ఎండుమిర్చి- 2, కరివేపాకు- రెమ్మ, పసుపు- 1/2 స్పూన్, ఉప్పు- తగినంత, శనగపప్పు- స్పూన్, మినపప్పు- స్పూన్, వేరుశెనగ- 2 స్పూన్లు, ఆవాలు-1/2 స్పూన్, జీలకర్ర- 1/2 స్పూన్, ఇంగువ- స్పూన్లు.

తయారీ: ఉసిరికాయలను బాగా కడిగి, గింజ తీసి, తురుముకోవాలి. పోపు కోసం పాన్‌లో నూనె పోసి, పొయ్యి మీద పెట్టాలి. వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినప్పప్పు, వేరుశనగ పప్పు వేయాలి. ఇవన్నీ బంగారురంగు వచ్చేంత వరకు వేయించాలి. తర్వాత మిర్చి, కరివేపాకు, ఎండుమిర్చి వేయించాలి. ఉసిరికాయ తురుము వేయాలి. ఇప్పుడు ఉసిరి తురుము వేసి కలపాలి. వెంటనే పసుపు, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. పచ్చి వాసనపోయాక అన్నం వేసి కలపాలి. ఇంతే.. ఉసిరికాయ రైస్ రెడీ !

## తొక్కు పచ్చడి

కావాల్సినవి: ఉసిరికాయలు-10, ఎండుమిర్చి- 8, మెంతులు-1/2 స్పూన్, ఆవాలు- స్పూన్, జీలకర్ర-1/2 స్పూన్, వెల్లుల్లి రెబ్బలు-6, ఉప్పు- అవసరానికి తగినంత, పసుపు- 1/2 స్పూన్, నూనె- 3 స్పూన్లు, పోపు కోసం ఆవాలు- 1/2 స్పూన్, మినప్పప్పు- స్పూన్, కరివేపాకు- రెమ్మ.



తయారీ : ఉసిరికాయలను బాగా కడిగి తుడి చేసి, చిన్న ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి (గింజను వేరుగా తీసేయాలి). ఒక పాన్‌లో స్పూన్ నూనె వేసి వేడిచేయాలి. మెంతులు, ఆవాలు, ఎండుమిర్చి వేసి సువాసన వచ్చేంత వరకూ తక్కువ మంట మీద వేయించాలి. మెంతులు మాడకుండా చూసుకోవాలి. ఈ పదార్థాలు చల్లారాక, మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. అదే పాన్‌లో మిగతా నూనె వేసి ఉసిరి ముక్కలను వేసి, ఐదు నిమిషాలు వేపాలి. పసుపు, ఉప్పు వేసి కలపాలి. ఉసిరి ముక్కలు కొద్దిగా మెత్తగా వేగాక తీసి పక్కనపెట్టుకోవాలి. వేపిన ఉసిరి ముక్కలు, ముందుగా చేసిన మసాలా పొడి మిక్సీలో వేసి, చిన్నగా తరిగిన వెల్లుల్లి కూడా వేసి గ్రైండ్ చేయాలి. పచ్చడి మరీ గట్టిగా ఉంటేనే నిల్వ ఉంటుంది. పోపు కోసం ఒక చిన్న పాన్‌లో నూనె వేసి, వేడయ్యాక ఆవాలు, మినప్పప్పు, కరివేపాకు, ఎండుమిర్చి వేసి వేయించి పచ్చడిలో పోయాలి. ఇంతే..ఉసిరికాయ పచ్చడి రెడీ!.



## స్వీట్

కావాల్సినవి: ఉసిరి- 10 నుంచి 12, బెల్లం- కప్పు, యాలకుల పొడి- చిటికెడు, నెయ్యి- స్పూన్.

తయారీ: ఉసిరిని శుభ్రంగా కడిగి ముక్కలుగా చేసి, విత్తనాలు తీసేయాలి. ముక్కలను కొద్దిగా ఉడికించాలి. తర్వాత బెల్లం పాకం చేసి, అందులో ఉసిరి ముక్కలు వేసి మరిగించాలి. చివరగా యాలకుల పొడి చల్లి, దించాలి. ఉసిరి పుల్లగా ఉంటుందనే కారణంతో చాలామంది దూరంగా పెడతారు. కానీ ఉసిరితో చేసే ఈ స్వీట్ మాత్రం చిన్నపిల్లలకూ నచ్చేలా ఉంటుంది.




# దలాల్ స్ట్రీట్‌లో ట్రంప్ యుద్ధోన్మాద కల్లోలం

## రూ.6.5 లక్షల కోట్ల సంపద హుష్‌కాకి
## సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకు పైగా



ముంబయి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధోన్మాద చర్యలు దలాల్ స్ట్రీట్‌లో కల్లోలం సృష్టించాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. వారాంతంలో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ మరణించారనే వార్త ఇన్వెస్టర్లలో తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. ఈ ఉద్రిక్తతలు మరింత పెరగొచ్చనే ఆందోళనల్లో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1,048 పాయింట్లు లేదా 1.29 శాతం క్షీణించి 80,239కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 313 పాయింట్లు లేదా 1.24 శాతం నష్టపోయి 24,866 వద్ద ముగిసింది. ఇంతక్రితం సెషన్‌తో పోల్చితే బిఎస్ఇ 2700 పాయింట్లు పతనమై.. ఓ దశలో 78,543 కనిష్ట స్థాయిని తాకింది. ఈ ఒక్కరోజే బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ.6.5 లక్షల కోట్లు హరించుకుపోయి రూ.457 లక్షల కోట్లకు పడిపోయింది. నిఫ్టీలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.58 శాతం, 1.75 శాతం చొప్పున క్షీణించాయి. సెన్సెక్స్-30లో కేవలం బిఇఎల్ 2.09 శాతం, సన్‌ఫార్మా 0.84 శాతం, ఐటిసి 0.38 శాతం చొప్పున పెరగ్గా.. మిగితా 27 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. వరుస అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు ఆరు నెలల కనిష్ట స్థాయికి క్షీణించాయి.

యుద్ధ వాతావరణం కారణంగా ప్రపంచ చమురు సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయంతో చమురు రంగ షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు వరుసగా అమ్మకాలకు మొగ్గు చూపడం మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. రంగాల వారీగా చూస్తే ఆటోమొబైల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు 2 శాతం కంటే ఎక్కువ నష్టపోయాయి. ముఖ్యంగా ఇండిగో, ఎల్ అండ్ టి, అదానీ పోర్ట్స్ వంటి దిగ్గజ షేర్లు 3-6 శాతం వరకు పతనమయ్యాయి. ఇన్వెస్టర్లు యుద్ధ పరిణామాలను గమనిస్తూ నాణ్యమైన బ్యాంకింగ్, ఆటోమొబైల్, డిఫెన్స్ రంగ షేర్లను నెమ్మదిగా కొనుగోలు చేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మిగితా స్టాక్స్ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఇప్పట్లో మార్కెట్లలో స్థిరత్వం రాకపోవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌ను ఢీకొట్టనున్న ఇంగ్లాండ్

టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరిన నాలుగు జట్లు ఖరారయ్యాయి. ఆదివారం రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై భారత జట్టు 5 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఓపెనర్ సంజూ శాంసన్ 97 పరుగుల అజేయ చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడి, ఇండియాను సెమీఫైనల్‌కు చేర్చారు. సెమీఫైనల్‌లో చోటు దక్కించుకున్న నాలుగో జట్టు భారత్. భారత్‌తో పాటు ఫైనల్-4 బెర్త్ దక్కించుకున్న మిగిలిన మూడు జట్లు ఏవి, సెమీఫైనల్ మ్యాచ్‌లు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయో వివరాలు ఇక్కడ తెలుసుకోండి.భారత్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు సెమీఫైనల్స్ చేరాయి. భారత్ కంటే ముందే దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్‌లో తమ స్థానాలను ఖరారు చేసుకున్నాయి. సూపర్-8లోని మొదటి గ్రూప్ నుండి భారత్, దక్షిణాఫ్రికా జట్టు సెమీస్ చేరగా, రెండో గ్రూప్ నుండి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ తుది-4లో చోటు దక్కించుకున్నాయి. ఆసియా నుంచి చాలా దేశాలు టోర్నీ ఆడినా కేవలం భారత్ మాత్రమే సెమీఫైనల్స్ చేరుకోవడం విశేషం. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ తమ తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచి సెమీఫైనల్ చేరుకున్నాయి. మార్చి 1న రాత్రి ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచులో ఇండియా ప్రత్యర్థి వెస్టిండీస్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్ 4లో చోటు దక్కించుకుంది. ఇక సూపర్-8 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు శ్రీలంకను 65 పరుగులు లేదా అంతకంటే ఎక్కువ తేడాతో ఓడించలేకపోవడంతో న్యూజిలాండ్ సెమీఫైనల్స్ చేరిందని తెలిసిందే. 2026 టీ20 వరల్డ్ కప్ మొదటి సెమీఫైనల్ మ్యాచ్ మార్చి 4న దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. ఇందులో విజేత తొలి ఫైనలిస్ట్ అవుతుంది. రెండో సెమీఫైనల్ మ్యాచ్ భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. రెండో ఫైనలిస్ట్ డిసైడ్ చేసే మ్యాచ్ ఇది.


మొదటి
గ్రూప్ నుండి భారత్,
దక్షిణాఫ్రికా
రెండో గ్రూప్ నుండి ఇంగ్లాండ్,
న్యూజిలాండ్
సెమీఫైనల్స్ చేరిన నాలుగు జట్లు






# సంజూ శాంసన్..
## కోహ్లీ, రోహిత్ రికార్డ్ బద్దలు!






టీమిండియా విధ్వంసకర బ్యాటర్ సంజూ శాంసన్ చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఛేజింగ్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అలాగే టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక బౌండరీలు బాదిన ఆటగాడిగా కూడా సంజూ శాంసన్ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల రికార్డులను సంజూ శాంసన్ అధిగమించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా వెస్టిండీస్‌తో కోల్‌కతా వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్)అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటి వరకు టీ20 ప్రపంచకప్ ఛేజింగ్‌లో టాప్ స్కోర్ కోహ్లీ పేరిట ఉండేది. అతను టీ20 ప్రపంచకప్ 2022లో పాకిస్థాన్‌పై, 2016 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై ఛేజింగ్‌లో 82 పరుగులు చేశాడు.సంజూ శాంసన్ తరహాలోనే ఈ రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ భారత్‌కు విజయాన్నందించాడు. తాజా మ్యాచ్‌లో సంజూ 97 పరుగులతో అజేయంగా నిలిచి కోహ్లీని వెనక్కినెట్టాడు. ఈ మ్యాచ్‌లో 16 బౌండరీలతో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక బౌండరీలు బాదిన రోహిత్ శర్మ(15)ను రికార్డును అధిగమించాడు.రోహిత్ శర్మ 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై 7 ఫోర్లు, 8 సిక్సర్లతో 15 బౌండరీలు బాదగా.. సంజూ శాంసన్ తాజా ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 16 బౌండరీలు బాది హిట్ మ్యాన్‌ను అధిగమించాడు. సురేశ్ రైనా తర్వాత టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ కలిగిన రెండో భారత బ్యాటర్‌గా సంజూ శాంసన్ నిలిచాడు. 2010 టీ20 ప్రపంచకప్‌లో సురేష్ రైనా(60 బంతుల్లో 101) సౌతాఫ్రికాపై సెంచరీతో చెలరేగాడు. పొట్టి ప్రపంచకప్‌లో భారత్ తరపున సెంచరీ బాదిన ఏకైక బ్యాటర్ కూడా సురేష్ రైనానే కావడం గమనార్హం.గురువారం వాంఖడే వేదికగా జరిగే సెమీఫైనల్లో ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. సంజూ శాంసన్ సూపర్ ఫామ్ నేపథ్యంలో అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనడానికి సంజూ శాంసన్ కెరీరే ఉదాహరణ. ఈ మెగా టోర్నీకి ముందు సంజూ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడ్డాడు. ఐదు మ్యాచ్‌లకు ఐదింటిలో విఫలమయ్యాడు. చివరకు తుది జట్టులో చోటు కోల్పోయాడు. కానీ అనూహ్యంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అసలు సిసలు మ్యాచ్‌లో సత్తా చాటాడు. జీవితానికి సరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు.



## ‘ది బ్లఫ్’పై మహేశ్ రివ్యూ.. ‘వారణాసి’ అప్‌డేట్ ఇచ్చిన ప్రియాంక

ప్రియాంక చోప్రా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ‘ది బ్లఫ్’ తాజాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలై ఆదరణను సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రంపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. తాజాగా నటుడు మహేశ్ బాబు , రాజమౌళి ఈ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ప్రియంక చాలా బాగా చేసిందని ప్రశంసించారు.“ది బ్లఫ్.. యాక్షన్, ఎమోషన్స్ అన్నీ ఉన్న సినిమా. ప్రియాంక అదరగొట్టింది. అద్భుతమైన నటనతో అన్ని సన్నివేశాల్లో బాగా నటించింది. ఈ చిత్రంలో భాగమైన వారందరికీ నా అభినందనలు” అని మహేశ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీనికి ప్రియాంక స్పందిస్తూ పెట్టిన రిప్లై అందరినీ ఆకట్టుకుంటోంది. థాంక్యూ మై ఫ్రెండ్.. అని మహేశ్‌కు రిప్లై పెట్టిన ఆమె.. త్వరలోనే అంటార్కిటికాలో కలుద్దాం అన్నారు. దీంతో ‘వారణాసి’ తర్వాత షెడ్యూల్ అక్కడ జరగనుందని అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు చాలా రోజుల తర్వాత ‘వారణాసి’ అప్‌డేట్ వచ్చిందని సంబర పడుతున్నారు.‘ది బ్లఫ్’పై దిగ్గజ దర్శకుడు రాజమౌళి కూడా పోస్ట్ పెట్టారు. చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. “వెంటవెంటనే హావభావాలు మార్చే సన్నివేశాల్లో గొప్పగా నటించడం కొంతమంది హీరోయిన్స్‌కు మాత్రమే సాధ్యం. ప్రియాంక అలాంటివారిలో ముందుంటారు. ‘ది బ్లఫ్’ ఆమె ప్రతిభకు మరొక నిదర్శనం. ఇందులో చాలా యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయి. పూర్తిగా ఆస్వాదించాను” అని రాజమౌళి పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ‘వారణాసి’ తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. అందులో మందాకిని పాత్రలో ప్రియాంక నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ ఔట్




గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. కాగా ఈ చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే స్పిరిట్ షూటింగ్‌ను తాను ఇంకా మొదలుపెట్టలేదని క్లారిటీ కూడా ఇచ్చాడు ప్రకాశ్ రాజ్. ఇదిలా ఉంటే మరోవైపు ఎవరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ లుక్‌ను షేర్ చేశారు. ఈ నేపథ్యంలో తాజా పుకారు ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ప్రకాశ్ రాజ్ పేరు ట్యాగ్ చేయకపోయే సరికి దాదాపు స్పిరిట్ నుంచి తప్పుకున్నట్టేనంటూ కొత్త వార్త తెరపైకి వచ్చింది. రాజకీయాలకు సంబంధించిన కామెంట్స్ చేయడం సినిమాపై ప్రభావం చూపించే అవకాశం ఉందని సందీప్ రెడ్డి వంగా ప్రకాశ్ రాజ్‌కు చెప్పాడట. అయితే కామెంట్స్ చేయడం గురించి ప్రకాశ్ రాజ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి ఎలాంటి హామీనివ్వకపోవడంతో ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పించి వివేక్ ఒబెరాయ్‌ను తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ ఈ వార్తలపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది.



## సూర్య కొత్త సినిమా టైటిలిదే.. ఫస్ట్‌లుక్ చూశారా!

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. నేడు ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ‘సూర్య 46’గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రానికి ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. సూర్య చిన్న బాబును ఎత్తుకొని పాల డబ్బాతో ఉన్న ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రంగా ఇది రానున్నట్లు వెల్లడించారు. ఈ జులైలో దీన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.‘లక్కీ భాస్కర్’ వంటి హిట్ సినిమా తర్వాత వెంకీ దర్శకత్వంలో రానున్న ప్రాజెక్ట్ కావడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలను సూర్య వింటేజ్ లుక్ రెట్టింపు చేసింది. ఈ సినిమాలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. రవీనాటాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## దుబాయ్‌లో అజిత్, మాధవన్.. క్షేమంగానే ఉన్నారన్న సిబ్బంది

ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం వేళ.. పలు దేశాల్లో దాడులు జరుగుతోన్న విషయం తెలిసిందే. కువైట్, ఖతార్, యూఏఈలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ సమయంలో అక్కడే ఉన్న అజిత్, మాధవన్‌ల గురించి వారి అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా అజిత్ టీమ్ ఈ వార్తలపై స్పందించింది. ఆయన క్షేమంగా ఉన్నారని తెలిపింది.మోటార్‌స్పోర్ట్స్ ఈవెంట్స్ కోసం ఈ మధ్యకాలంలో అజిత్ ఎక్కువ సమయం దుబాయ్‌లోనే ఉంటున్నారు. ఇటీవల ఆయన తిరిగి చెన్నై రావాల్సిఉండగా దుబాయ్ గగనతలంపై ఆంక్షలు విధించడంతో ఆయన అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అజిత్ క్షేమంగా ఉన్నారని.. ఆయన ప్రణాళికల్లో మార్పులు చేసుకున్నారని మేనేజర్ చెప్పారు. అభిమానులు భయపడొద్దని అన్నారు. ఇక మాధవన్ కూడా తాను క్షేమంగానే ఉన్నానని తెలిపారు. ప్రస్తుతం తాను దుబాయ్‌లో లేనని కుటుంబంతో సహా అమెరికాలో ఉన్నట్లు మీడియాకు వెల్లడించారు. మరోవైపు దుబాయ్ గగనతలంలో ఇరాన్ క్షిపణుల దాడి దృశ్యాలను నటుడు మంచు విష్ణు ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. అవి తాముంటున్న ఇంటిని కదిలించాయని చెప్పారు. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పేలుడు తమను ఎంతో భయాందోళనకు గురి చేసిందని భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అన్నారు.

## ఉగాదికి ప్రత్యేక గ్లింప్స్‌తో!

ఈ సంక్రాంతికి ‘మన శంకర వరప్రసాద్ గారు’ చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు చిరంజీవి. ఇప్పుడు ‘విశ్వంభర’తో మరోమారు ప్రేక్షకుల్ని పలకరించేందుకు సమాయత్తమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వం వహించిన ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఆలస్యమవుతూ వచ్చిన ఈ చిత్రం.. ఇప్పుడు అన్నీ ఓ కొలిక్కి వస్తుండటంతో విడుదల తేదీ ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. దీని కోసం చిత్ర బృందం ఓ ప్రత్యేక గ్లింప్స్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీన్ని మార్చిలో ఉగాది సందర్భంగా విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇది ఆధ్యాత్మిక అంశాలతో నిండిన ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. 14 లోకాలతో ముడిపడిన కథగా ఉంటుంది. ఈ చిత్రానికి ఎం.ఎం కీరవాణి సంగీతమందిస్తుండగా.. ఛోటా కె నాయుడు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



## ఆ అవసరం నాకు లేదు.. నా పనితోనే సమాధానం చెప్తా!

ఇండస్ట్రీలో నాతో కలిసి పనిచేయడం కొంచెం.. కష్టమనే మాటలు వింటూంటానంటోంది కథానాయిక తాప్సి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని పంచుకుంది. “కెరీర్‌లో కొన్నిసార్లు అవకాశాలు వచ్చి పోతుంటాయి. ఆ సమయంలో వారి నుంచి మీరు ఈ సినిమాలో ఉండకూడదనుకోవడం లాంటి విషయాలు మాత్రమే తెలుస్తాయి. కానీ, కొన్నిసార్లు సినిమాల్లో హీరోలే.. హీరోయిన్లను నిర్ణయిస్తారు. మరికొన్నిసార్లు దర్శకులు కూడా తమకు ఈ కథానాయికే కావాలని ఎంపిక చేసుకుంటారు. అలా వారు అనుకున్న వాళ్లతో సినిమా చేస్తారు.ఉదాహరణకు నేను అగ్ర హీరో షారుక్ ఖాన్ సరసన నటించిన ‘డంకీ’ సినిమానే తీసుకుందాం. దర్శకుడు రాజ్ కుమార్ హిరాణి ఆ సినిమా కోసం నన్నే తీసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు చాలా మంది ఆశ్చర్యానికి గురయ్యారు. ఎందుకంటే వారి దృష్టిలో నేను షారుక్‌కి జోడీగా నటించే తారల జాబితాలో లేకపోవచ్చు. అప్పుడు నేను హీరోయిన్‌గా ఎంపికవ్వడం చాలా మందికి షాక్ అనే భావిస్తున్నాను. ఆ సందర్భంలో దర్శకుడు నన్ను కోరుకున్నారని మాత్రం కచ్చితంగా చెప్పగలను.కొన్నిసార్లు నాతో కలిసి పనిచేయడం కొంచెం కష్టమనే మాట వింటూంటాను. ప్రత్యక్షంగా కాదుగానీ, పరోక్షంగానే విన్నాను. కానీ అదెలా అనేదే అర్థం కావట్లేదు. ఎందుకంటే ఇండస్ట్రీలో నా కెరీర్‌ని చూసుకుంటే నాతో పనిచేసిన దర్శకులే మళ్లీ మళ్లీ నాతో కలిసి ప్రాజెక్ట్‌లు చేశారు. ఒకవేళ కష్టంగా అనిపిస్తే ఇలా జరగదు కదా! ఎందుకంటే.. రెండోసారి ఇబ్బంది పడాలని ఎవరూ అనుకోరు. బహుశా నాతో పనిచేయని వ్యక్తులకు నేను తెలియకపోవచ్చు. వాళ్లే ఇలా ప్రచారం చేసి ఉండొచ్చు. దాని గురించి ఆలోచించి బయటికి వచ్చి నేనేంటో అందరికీ నిరూపించాలని అనుకోను. అలా చెప్పాల్సిన అవసరం నాకు లేదు. నా పనితోనే సమాధానం చెప్తాన”ని చెప్పింది.



## ధనుష్ యాక్షన్ వేసవిలో

వైవిధ్యమైన కథలతో దర్శకుడిగా, కథానాయకుడిగా సినీప్రియుల్ని అలరిస్తుంటారు ధనుష్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ‘కర’. “ఈ ఆటలో అందరూ దోషులే.. కానీ కారణాలే వేర్వేరు” అంటూ ఇటీవలే ఈ చిత్రాన్ని ప్రకటించారాయన. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు. మమితా బైజు కథానాయిక. ఐషారి కె. గణేశ్ నిర్మిస్తున్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ చిత్రాన్ని వేసవి సందర్భంగా ఏప్రిల్ 30న థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. “గ్రామీణ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో ధనుష్ రైతు పాత్రలో సరికొత్తగా కనిపించనున్నారు. ఇందులోని ప్రతి పాత్ర ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచేలా ఉంటుంద”ని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రంలో జయరామ్, కేఎస్ రవికుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131